విద్యుత్ సంస్థ మీటర్ రీడర్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి.. ఎమ్మెల్యే పరిటాల సునీతకు విన్నపం 2

# నిజం చెప్పుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

బొకేలు వద్దు.. బుక్స్ తీసుకురండి: మంత్రి సత్యకుమార్ యాదవ్ 2

సూర్యాపేట | శుక్రవారం | 28-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 124 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

- ఎవరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి
- రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాన్న తృప్తి
- తన పదవీకాలం ముగిసిందన్న సీఎం రేవంత్ రెడ్డి
- సోనియాతో మధుయాష్కీ,మహేశ్ కుమార్ గౌడ్‌ల భేటీ
- పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేతలు



న్యూఢిల్లీ,జూన్27(( నిజం చెపుతాం న్యూస్ )

టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మూన్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి. ఈ నెల 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తి అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం 3 సంవత్సరాలు. ఆ తర్వాత కొత్త వారిని నియమించాల్సి ఉంటుంది. లేదా పొడిగించవచ్చు. అయితే, సీఎంగా, పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పోస్టును మరొక నేతకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. నిజానికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త బాస్ వస్తారని అంతా ఊహించారు. కానీ లోక్ సభ ఎన్నికలు వెంటనే ఉండటంతో రేవంత్ రెడ్డినే అధిష్టానం కొనసాగించేసింది. దీంతో ఇప్పుడు మార్పు అనివార్యం కాగా, రేవంత్ రెడ్డి కూడా సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని, కొత్త పీసీసీ చీఫ్ నిర్ణయంపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ కోరారు. బీసీ లేదా ఎస్సీ సామాజికవర్గ నేతకు పీసీసీ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.




# ఫైనల్లోకి భారత్

## ఇంగ్లండ్‌ను తిప్పేశారు..

హైదరాబాద్,జూన్27( నిజం చెపుతాం న్యూస్ )

టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్‌లో భారత జట్టు ఘన విజయం సాధించింది. గయానా వేదికగా గురువారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో డిపెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించి ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా ఇంగ్లండ్ ముందు 172 పరుగుల టార్గెట్ సెట్ చేసింది. అనంతరం చేజింగ్ కు దిగిన ఇంగ్లండ్ పై భారత్ బౌలర్లు విరుచుపడ్డారు. ఈ క్రమంలో మొత్తంగా ఇండియా జట్టు ఇంగ్లండ్‌ని 103 పరుగులకు ఆలౌట్ చేసింది. ఇక.. 68 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసుకుని అలవోకగా ఫైనల్స్‌కి దూసుకెళ్లింది. దీంతో ఇండియా అభిమానులు సంబురాలు చేసుకున్నారు.మ్యాచ్ ప్రారంభంలోనే పలుమార్లు వర్షం ఆటంకం కలిగించింది. ఒక దశలో మ్యాచ్ రద్దు అవుతుందేమో అనే అనుమానం క్రికెట్ అభిమానుల్లో కలిగింది. కాగా, రెండు సార్లు అంతరాయం తర్వాత మళ్లీ మ్యాచ్ ప్రారంభం కాగా, 9 బాల్స్ ఆడిన కోహ్లీ తొమ్మిది పరుగులు మాత్రమే చేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు.దీంతో ఒకింత అభిమానులు నిరాశకు గురయ్యారు.ఆ తర్వాత వచ్చిన రిశబ్ పంత్ (4) కూడా తక్కువ స్కోరుకే అవుటయ్యాడు. అయితే స్లో పిచ్ అయినప్పటికీ కెప్టెన్ రోహిత్ శర్మ (57), సూర్య కుమార్ యాదవ్ (47) స్కోరు బోర్డుని మెల్ల మెల్లగా పరుగులు పెట్టించారు. వీరిద్దరి భాగ్యస్వామ్యంలో స్కోరు బోర్డు వంద పరుగుల మార్క్‌ని దాటేసింది. అదే క్రమంలో హిట్ మ్యాన్ రోహిత్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో రోహిత్ 57 పరుగుల వద్ద అవుటయ్యాడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా(23), జడేజా (17), అక్షర్ పటేల్ (10) పర్వాలేదు అనిపించారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 171 పరుగులు చేసింది.

ఇక.. చేజింగ్‌కు దిగిన ఇంగ్లండ్ జట్టుకు మొదటి నుంచి కష్టాలే ఎదురయ్యాయి. భారత స్పిన్ బౌలర్ల దెబ్బకు వరుసగా వికెట్లు కోల్పోయి పెవిలియన్ దారిపట్టారు. ఒక దశలో 60 పరుగుల స్కోరు కూడా దాటుతారో లేదా అన్న అనుమానం కలగింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో కేవలం ఇద్దరు ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అందులో అర్చర్ (21) ఆ తర్వాత జోస్ బట్లర్ (23), లివింగ్ స్టోన్ (11), బ్రూక్ (25)

# రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

## జడ్పీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్

సిద్దిపేట,జూన్27(( నిజం చెపుతాం న్యూస్ )

:రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. రైతుభరో సా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతుబంధు పంట అయ్యాక ఇస్తారా ?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపిం చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి.

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

- రూ.42 వేల కోట్లు ఖర్చుతోమిషన్ భగీరథ దోపిడీ
- గ్రామాలకు నేటికీ అందని మంచినీరు
- రూ.130 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- భద్రాద్రి జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి




ఖమ్మం,జూన్27(( నిజం చెపుతాం న్యూస్ )

: గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.130 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో భట్టి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ కోసం రూ.42 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అయినా ఇంటింటికి తాగు నీరు ఇవ్వలేదన్నారు. ప్రతి ఇంటికి పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చామని చెప్పారని, రూ.125 కోట్లతో మళ్లీ పనులు ఎందుకు చేపడతామని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ చాలా గ్రామాలకు మంచి నీరు అందడం లేదన్నారు. గతంలో వెలుగులు నింపిన థర్మల్ ప్రాజెక్టులు మూతపడ్డాయని విమర్శించారు. థర్మల్ ప్రాజెక్టులు మొదలు పెడితే ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రజలు కోరుతున్నట్లుగా పాల్వంచ, కొత్తగూడం మున్సిపాలిటీని కలుపుతామన్నారు.

# నేడు వరంగల్ జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

## కలెక్టరేట్‌లో మంత్రుల సమీక్ష

వరంగల్,జూన్27( నిజం చెపుతాం న్యూస్ )

వరంగల్ జిల్లాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించనున్న సందర్భంగా అమంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎంకు నివేదించనున్న పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ను జాగ్రత్తగా పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి సీతక్క, కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

# నిజం చెపుతాం న్యూస్ జర్నలిస్టులకు పత్రికా రంగంలో వస్తున్న మార్పుల గురించి అవగాహన

## సీఈవో క్రాంతి కుమార్

జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్):

నిజం చెపుతాం న్యూస్ సీఈవో కర్నాటి కాంతి కుమార్ ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టులను కలిసి పత్రికా రంగంలో వస్తున్న మార్పుల గురించి నిజం చెపుతాం న్యూస్ జర్నలిస్టులకు అవగాహన కల్పించుట కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని శ్రీనిధి వెంచర్స్ లో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నిజం చెబుతాం న్యూస్ చైర్మన్ కర్నాటి క్రాంతి కుమార్ పాల్గొని మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగు మూల స్తంభాల్లో మీడియా ఒకటని మీడియాను ఎవరూ అడ్డుకోలేరని ఉన్నతంగా ఎదగడానికి మీడియా ఎంతో ఉపయోగపడుతుందని సమాజంలో జరుగుతున్న ప్రతి విషయంపై జర్నలిస్టులకు అవగాహన ఉండాలని ప్రతి వార్త పై పట్టు ఉండాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ప్రభుత్వ పథకాల అమలు తీరులో లోపాలు



గుర్తించగలగాలి ప్రభుత్వ అధికారుల పనిని పర్యవేక్షించాలి ప్రజాప్రతినిధుల దినచర్యను గమనించాలి మన ప్రాంతంలో ఉన్నటువంటి ప్రతి సమస్య మీద మన జర్నలిస్టులు స్వయంగా వెళ్లి పరిశీలనచేసి ఎవరికైతే అన్యాయం జరిగిందో వారి తరఫునుండి మన న్యూస్ పేపర్ ద్వారా వారి సమస్యను పరిష్కరించే విధంగా వారికి న్యాయం జరిగే విధంగా మన వృత్తి ధర్మాన్ని



పాటించాలి అలా పరిశీలన చేసిన వార్తలను ప్రపంచానికి తెలియజేసిన వాడే నిజమైన జర్నలిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యూరో శ్రీనివాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ, ఖమ్మం జిల్లా స్టాపర్ యంగల గౌతమ్, ఖమ్మం జిల్లా స్టాపర్ కొండమీది శ్రీనివాసరావు, ఆయా మండలాల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

## మాంగల్య సిల్క్స్ షాపింగ్ ను మూసివేస్తే, స్థానిక వ్యాపారస్తులు బతుకుతారు... పట్టణ వస్త్ర వ్యాపారస్తులు వినతి.



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) గత కొన్ని నెలల కిందట పట్టణంలో కార్పొరేట్ సంస్థ అయిన మాంగల్య చర్చ్ షాపింగ్ మాల్ను పూర్తిగా తొలగిస్తే పట్టణంలో ఉన్నటువంటి వస్త్ర వ్యాపారస్తుల యొక్క జీవన విధానం మెరుగుపడుతుందని, కావున మాంగల్య సిల్క్స్ షాపింగ్ మాల్ను పూర్తిగా తొలగించాలని పట్టణ వ్యాపారస్తులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ మాంగల్య షాపింగ్ కాంప్లెక్స్ వచ్చినప్పుడు నుంచి మాకు కనీసం బోనీ కూడా అవ్వటం లేదని లక్షల్లో అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని బ్రతుకు చాలా కష్ట పరిస్థితుల్లో ఉందని తెలిపారు. బాడుగలు, పని చేసే వారికి జీతాలు ఇవ్వాలి అంటే చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో చిలక మధుసూదన్ రెడ్డికి తమ సమస్యను తెలపడం జరిగిందని, కావున మరోసారి ఈ మాంగల్య షాపింగ్ మాల్ తీసివేయించే బాధ్యతను అమలుపరచాలని తాము కోరడం జరిగిందని తెలిపారు. చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యను ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకుని వెళ్లి వారి సహకారంతో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, తాను కలిసి సమాలోచన చేసుకొని తప్పకుండా మాంగల్య షాపింగ్ మాల్ను పంపించే ప్రయత్నాన్ని తీసుకుంటామని తెలిపారు. వారి హామీ మేరకు సంతృప్తి చెందిన వ్యాపారస్తులు చిలకం మధుసూదన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ మీటర్ రీడర్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి.. ఎమ్మెల్యే పరిటాల సునీతకు విన్నపం



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఉద్యోగస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఎస్ ఎస్ బి ప్రధాన కార్యదర్శి దస్తగిరి, అనంతపురం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్లుగా పని చేస్తున్నామని, 2018లో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు మా సమస్యలను వివరించగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖ మంత్రి కళా వెంకట్రావు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ లీడర్లను రీడింగ్స్ తో పాటు బిల్ కలెక్షన్ కూడా చేస్తూ నెల రోజులు పనిని కల్పించే విధంగా జీవోను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కానీ 2019లో ప్రభుత్వం మారడంతో మాకు కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. మాకు వచ్చే వేతనాల్లో కూడా వైసిపి కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం జరిగిందని, కక్ష సాధింపు చర్యలు చేపట్టి మీటర్ రీడర్లకు పని దినాలు తగ్గించి మా కడుపును కొట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగిందని తెలిపారు. మా ప్రభుత్వం రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. ప్రస్తుతం మా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు పరిటాల సున్నితను కోరారు. స్పందించిన పరిటాల సునీత మాట్లాడుతూ తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ఉద్యోగ భద్రత నెలసరి వేతనాలు అమలు చేసేలా కృషి చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధ్యక్షులు సలీం భాష, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి, నాగరాజు ,జగదీష్ ,ఆనంద్, రాజు, సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ ఆర్టీసీ డిపోను అధికారికంగా సందర్శించిన ఎమ్మెల్యే జీవి

**ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**

**ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళతా**

**వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు**



వినుకొండ టౌన్ జూన్ 27 (నిజం చెపుతాం) వినుకొండ బస్టాండ్ లో పరిస్థితులు అద్వాన్నంగా ఉన్నా, దుర్గంధం వెదజల్లుతున్నా వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులుకు ఏమాత్రం కోపం రాలేదు. బస్టాండ్, బస్ షెడ్ డిపోలలో కలియతిరిగి పరిస్థితులు పరిశీలించారు. ప్రయాణికులతో, ఆర్టీసీ ఉద్యోగుల తో స్నేహపూర్వకంగా మాట్లాడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆంజనేయులుతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు కూడా ఆర్టీసీ డిపో సందర్శనలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులు అద్వాన్నంగా ఉన్నా దుర్గంధంలో కూడా ఓపిగ్గా మరుగుదొడ్ల కూడా పరిశీలించారు. ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పై ఏ మాత్రం ఆగ్రహం వ్యక్తం చేయకుండా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మాత్రమే ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వినుకొండ ఆర్టీసీ డిపోను గురువారం ఉదయం ఆయన అధికారికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు. అధ్వానంగా, దుర్గంధం వెదజల్లుతున్న మరుగుదొడ్లు నిర్మించాలని, దెబ్బతిన్న ప్లాట్ఫామ్ బండ పరుపు, ఆర్టీసీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించాలని, కాలం చెల్లిని బస్సులను తొలగించి, వాటి స్థానంలో నూతన బస్సు సర్వీసులను వేయించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు విన్నవించారు. ఆర్టీసీ డిపోల్లో ఉద్యోగులు, గ్యారేజీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వారికి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఆర్టీసీ ఆర్ యమ్ శ్రీనివాసరావు, డిపో మేనేజర్ ఆంజనేయ నాయక్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేరళ త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ ను సత్కరించిన మానవ సేవా సమితి



వినుకొండ రూరల్ జూన్ 27 (నిజం చెపుతాం) కేరళ రాష్ట్రం త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ మైలవరపు విఆర్ కృష్ణ తేజని సత్కరించి అభినందనలు తెలియజేశారు మానవ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు పీవీ సురేష్ బాబు. సేవా దృక్పథంతో నీతి నిజాయితీలతో పనిచేసేటువంటి కలెక్టర్ మన రాష్ట్రంలో సేవలందిస్తే బాగుంటుందని కోవిడ్ సమయంలో చనిపోయినటువంటి పేరెంట్స్ ఆశయాల కోసం పిల్లల్ని చదివించడం కృష్ణ తేజ చేసిన సేవలో ప్రధానమైనదని అన్నారు.జిల్లా కలెక్టర్ కృష్ణ తేజ పల్నాడు జిల్లా చిలకలూరిపేట వీరి స్వగ్రామం ఈయన సేవలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ అవార్డు ప్రధానం చేసింది. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి సభ్యులు ఎయిర్ ఫోర్స్ టెక్నికల్ ఇంజనీయర్ చవళం వెంకట సాయి కుమార్. సయ్యద్ జాబీర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మీరందరూ కలవడం సంతోషమని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## ప్రజలందరికీ సేవలు చేయడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం.. రోటరీ క్లబ్ డిజిఎన్ డి కేశవరెడ్డి.



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) ప్రజలందరికీ సేవలు చేయడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని రోటరీ క్లబ్ డిజిఎన్ డి కేశవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బిడ్డకు పాలు ఇచ్చు గదిని (బేబీ ఫీడింగ్ రూమ్) ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోటరీ క్లబ్ లో విధులు నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డి వారి నాన్నగారైన కీర్తిశేషులు కొత్తపల్లి ఉలిక్కి రెడ్డి జ్ఞాపకార్థం 45 వేల రూపాయలతో ఈ గదిని నిర్మించి, తల్లులకు అంకితం చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఎంతో అత్యవసర కుటుంబ అవసరాల నిమిత్తం ప్రయాణ సమయంలో బస్టాండులో నిరీక్షణ చేసే సమయంలో తల్లికి పాలు ఇవ్వడానికి ఇటువంటి గదిని ఏర్పాటు చేయడం నిజంగా గర్వించదగ్గ, సంతోషించదగ్గ విషయమని వారు తెలుపుతూ రోటరీ క్లబ్ కమిటీతో పాటు నరేందర్ రెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ తరఫున ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం కేవలం ధర్మవరం రోటరీ క్లబ్ కి సాధ్యమైందని వారు తెలిపారు. వందలాదిమంది తల్లులకు ఈ గది ఒక దేవుని గదిగా, వారి సొంతింటి ఇల్లుగా అగుపడుతుందని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి బిడ్డకు పాలు ఇచ్చు గదిని ఏర్పాటు చేయుటకు అవకాశం ఇచ్చిన వారికి కూడా ధన్యవాదాలు తెలిపారు. రోటరీ క్లబ్ నాటి నుండి నేటి వరకు భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవలు చేస్తూనే ఉంటుంది అని వారు తెలిపారు. అనంతరం ఇంచార్జ్ డిఎం శ్రీరాములు, ఆర్టీసీ ఉద్యోగులు రోటరీ క్లబ్ వారికి ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణం కోశాధికారి సుదర్శన్ గుప్తా, కృష్ణమూర్తి శివయ్య కొండయ్య రమేష్ బాబు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రేమ్ కుమార్, ఓబులేసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ఆశ్రమ స్లాబు నిర్మాణం ప్రారంభించిన ఎమ్మెల్యే



వినుకొండ రూరల్ జూన్ 27 (నిజం చెపుతాం) వినుకొండ అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అన్నదాన ఆశ్రమము నిర్మాణములో భాగంగా స్లాబ్ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం స్లాబ్ పనులు వద్ద కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఏకైక ఆలయం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము అని ప్రతిరోజు పేదల ఆకలి తీరుస్తున్న ఆలయ సేవకులు జాజుల మాల్యాద్రిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ సేవకులు పొట్లూరి సైదారావు నలబోతు రామకోటేశ్వరరావు, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, మోటమర్రి వెంకట నరసింహారావు, సనిశక్తి లక్ష్మీనారాయణ, పీవీ సురేష్, పువ్వాడ కృష్ణ, బత్తిక నరసింహారావు, గంగిశెట్టి నరసింహారావు, మహిళా భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సిఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి...



పోడూరు. జూన్ 27,నిజం న్యూస్ ప్రతినిధి. ఎస్సి వర్గీకరణ కై సిఎం చంద్రబాబు నాయుడు చేసిన వాక్యలు వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అంబేద్కర్ విగ్రహం నందు వర్షంలో నిరసన చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పుష్ప రాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటంతో అధికారులకు వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కొద్దిరోజులకే మాలలపై విషం చిమ్మటం చంద్రబాబు నాయుడుకి తగదన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు నిరసన ప్రదర్శించారు. చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు వర్గీకరణ పై వెనక్కి తీసుకోవాలని, గతంలో వర్గీకరణ పై సుప్రీంకోర్టు కేసు కొట్టేసిందని అలాంటిది అధికారులకు రావడానికి చంద్రబాబు ఒక మాదిగలే కాదు మాలలు కూడా ఓట్లు వేశారని అలాంటి చంద్రబాబు మాలలపై విషం చిమ్మటం మానుకోవాలన్నారు.వర్గీకరణ పై వ్యాఖ్య వెనక తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని పుష్ప రాజ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షు నేతల సువర్ణ రాజు, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు నేతల సాల్మన్ రాజు, భీమవరం నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు పిట్టా వినోద్ కుమార్, భీమవరం పట్టణ అధ్యక్షులు సిర్రా సాయి ,పెద పాటి యాకోబు, కటితల వందనం, సుబ్రమణ్యం ,గుండె ఇశ్రాయేలు, ప్రకాష్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు వద్దు.. బుక్స్ తీసుకురండి: మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) పట్టణం శారద నగర్ లోని ఎన్డీఏ కూటమి కార్యాలయంలో కార్యకర్తలు అభిమానులు కలిసేందుకు వస్తున్న వారికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక సూచన చేశారు. 'నిత్యం చాలా మంది కలిసేందుకు వస్తున్నారు. ఇది చాలా సంతోషంగా ఉంది. అయితే నా దగ్గరకు వచ్చే వారు పూల బొకేలకు బదులుగా నోటు బుక్స్, శాలువాలకు బదులుగా టవల్స్ వంటివి తీసుకొస్తే అవి పేదలు, విద్యార్థులకు ఉపయోగపడతాయి. మనం చేసే పని పది మందికి మేలు చేయాలనేది నా ఉద్దేశం. దీనికి అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నా' అని ట్వీట్ చేశారు.

## మానవతను చాటుకున్న బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) పట్టణములోని ప్రముఖ సంఘ సంస్కర్త, దయార్థ హృదయుడు, బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి మరోసారి తన మానవతను చాటుకొని ప్రజల మన్ననలు పొందారు. పట్టణంలోని 28వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఎల్ త్రీ లో ఓ నిరుపేద కుటుంబం నివసిస్తోంది. ఈ కుటుంబం తినేందుకు ఆహారం సరిగా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న డోలా రాజారెడ్డి ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు తెలియజేయగా, వారి ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి వెళ్లి నిత్యవసర సరుకులను డోల రాజారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఇప్పటికే రాజారెడ్డి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో మంచి గుర్తింపు కూడా పొంది ఉన్నారు. అటువంటివారు ఇటీవల బీజేపీ పార్టీలో చేరడం వల్ల మరింత సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డోల రాజారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను నా వంతుగా ఆదుకోవడం, సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతోందని, భవిష్యత్తులో కూడా తాను ఇలాగే సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు



వినుకొండ రూరల్ జూన్ 27 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలిచిన సందర్భంగా మరియు వినుకొండ శాసనసభ్యులుగా జీవీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కొచ్చర్ల గ్రామం నుండి బండి కొండలు,సన్నెబొయిన నాగేంద్ర బాబు, గోలి వెంకయ్యలు శ్రీశైలం దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్రను వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మరియు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొచ్చర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పరిశోధన కేంద్రాలుగా కడియం నర్సరీలు



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్ కడియం) అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీలు ఉద్యాన పరిశోధన కేంద్రాలుగా పనిచేస్తున్నాయని డాక్టర్ షేక్ ఎన్ మీరా డైరెక్టర్ అటరీ జోన్ 10,(అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్), మరియు డాక్టర్ ఆర్కె మాత్తుర్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్, హైదరాబాద్) తెలిపారు. గురువారం కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీని వంద మంది సీనియర్ శాస్త్రవేత్తలతో కలిసి ఈ నిపుణుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్కె మాత్తుర్, డాక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ దేశ విదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతం అన్నారు. ఇక్కడ ఉన్న కొన్ని వేల రకాల మొక్కజాతులు వాటి శాస్త్రీయ నామాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవచ్చు అన్నారు. అందుకే తాము ఏర్పాటు చేసే విజ్ఞాన పర్యటనల్లో తప్పనిసరిగా కడియం ప్రాంతాన్ని ఎప్పుడూ ఎంచుకుంటారని పేర్కొన్నారు. ఉద్యాన వన శిక్షకులకు, ప్రమీలరాణి (అగ్రికల్చర్ ఇన్స్టిట్యూట్ ), కరుణశ్రీ (హార్టికల్చర్ ఇన్స్టిట్యూట్ ) తదితరులు మాట్లాడుతూ, ఉద్యానవన శిక్షకులకు, విద్యార్థులకు ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ నర్సరీలో ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల మొక్కల వివరాలను శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత డాక్టర్ పుల్లా చంటియ్య, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్యనారాయణని అడిగి తెలుసుకొని కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రామకృష్ణ, పుల్లా వీరబాబు, మెర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి ఆరోగ్య మంత్రికి వినతి



వినుకొండ టౌన్ జూన్ 27 (నిజం చెపుతాం) వెలగపూడి సచివాలయంలో పల్నాడు జిల్లా ఆరోగ్య మిత్రాలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ నికలిసి, ఆరోగ్య మిత్ర సమస్యల గురించి అనుభవిస్తున్న బాధలను గురించి మంత్రికి కూలంకషంగా వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఆరోగ్య మిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలు వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర ఎస్సీ ఎస్టీ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యం.ప్రత్యూష, పల్నాడు జిల్లా ఆరోగ్య మిత్ర అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సింగంశెట్టి వెంకటేశ్వర్లు మంత్రికి వినతి పత్రం ఇచ్చి నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# యాక్షన్‌ఎయిడ్ ఆధ్వర్యంలో "వాతావరణ మార్పులపై అవగాహన సదస్సు"



మోటకొండూరు: జూన్ 27(నిజం చెపుతాం)

మొక్కలు పెంచుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దామని యాక్షన్ ఎయిడ్ హ్యుమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అన్నారు. గురువారం రోజు ఆయన మోటకొండూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో క్లైమెట్ చేంజ్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా శివలింగం మాట్లాడుతూ క్లైమెట్ చేంజ్ వల్ల ప్రపంచంలో పెను ప్రమాదాలు సంభవిచే అవకాశాలు ఉన్నాయని గాలి,నీరు కూడా కాలుష్యం అవుతున్నాయని అన్నారు. అంతేకాకుండా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని తద్వారా భూగర్భజలాలు కూడా వేడెక్కుతున్నాయని అన్నారు. ప్రకృతి విపత్తులు పెరిగి వరదలు ఒకవైపు, కరువు ఒకవైపు సంభవించడం జరుగుతుందని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎక్కువ నష్టపోతున్నారని, తద్వారా ఆహార పదార్థాల కొరత రానున్నదని అన్నారు. ఇది నియంత్రణ చేయడం కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రానిక్ వస్తువుల వినియగాన్ని కూడా అవసరానికి మించి వాడకుండ చూడాలని, అడవులను సంరక్షించుకోవాలని, శబ్ద కాలుష్యాన్ని తగ్గించుకోవాలని భూమి వేడి తాపానికి గురికాకుండ చూడాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల కారణంగా పిల్లలపై పెను ప్రభావం పడుతుందని చర్మ వ్యాధుల భారిన పడుతున్నారని అన్నారు. అందుకోసం మీ పుట్టినరోజు వేడుకలు జరుపుకునేటప్పుడు తప్పకుండ మొక్కలు నాటి వాటిని పెంచాలని సూచించారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కూడా మాట్లాడారు. ఈకార్యక్రమాలలో ఉపాధ్యాయనిలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 1నుండి అమలులోకి వస్తున్న 3 క్రిమినల్ మేజర్ చట్టాలను ఐలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది



**నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు మామిడి వెంకటరెడ్డి ఐలు జిల్లా అధ్యక్షుడు పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు దేశ వ్యాపితంగా నిరసన ఉద్యమం చేయాలనే పిలుపు మేరకు యాదాద్రి జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేయాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ నూతన చట్టాలను అన్ని బార్ అసోసియేషన్ లలో, జడ్జిలతో, ప్రజల్లో విస్తృతంగా చర్చ జరపాలని వారు అన్నారు. మనువాదులు తమ ఫాసిస్టు ఎజెంధాను క్రూరంగా అమలు పరచడానికి పోలీసు వ్యవస్థకు విశేష అధికారాలు కట్టబెట్టారు. తద్వారా ప్రజాస్వామ్య శక్తులకు ఏరకంగా భారత రాజ్యాంగ హక్కులు అందుబాటులో లేకుండా చేయపూనుకున్నారు. అందుకే టాడా, పోటా లాంటి ప్రత్యేక క్రూర చట్టాలను ఈ కొత్త చట్టాల రూపంలో జనరల్ చట్టాలుగా మార్చి అదే క్రూరత్వాన్ని,తీవ్రతను మొత్తం దేశ పౌరులందరిపై అమలుచేసి మొత్తం పౌరహక్కులను కాలరాయడమే ఈ చట్టాల అసలు ఎజెంఢా అని వారు అన్నారు. ఈ కొత్త క్రిమినల్ చట్టాలను అడ్డుకోవడం అత్యంత ఆవశ్యకం అని ఐలు భావిస్తున్నది. న్యాయవాదులు,ఇతర ప్రజా బాహుళ్యం ఈ అంధోళనలో భాగస్వాములై వాటి రద్దుకై యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదువు సోమయ్య,తడక మోహన్, పాల్వంచ జగతయ్య,సహాయ కార్యదర్శులు బోల్లపల్లి కుమార్ సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి బొడ్డు కిషన్ ఎండి.నిహాల్ మల్లేశం తదితరు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేసిన గుర్రం రాజు రజిత (దంపతులు)



మునుగోడు జూన్ 27 (నిజం చెబుతాం)

మునుగోడు మండలం రావిగూడెం, జక్కల వారి గూడెం గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో గురువారం వారం రోజున గుర్రం రాజు రజిత (దాత) దంపతులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్, వాటర్ బాటిల్స్, పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చాలని అన్నారు. తదుపరి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. డిస్క్ బెంచ్ లను అందిస్తానని అన్నారు. విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు ఈసారపు యాదయ్య, సుధాకర్, టీచర్లు, పుష్పలత, ధనలక్ష్మి, సిఆర్పిలు సతీష్, నర్సింహ, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రమౌళి, ఏ పీ వో శివరాత్రి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల స్వామి యాదవ్, వరికుప్పల వెంకన్న, వేముల లింగస్వామి, యంపల్ల శంకర్, ఏ ఎన్ ఎం ఆశ వర్కర్ వరికుప్పల లక్ష్మి, రజిత, తదితరులు పాల్గొన్నారు...

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

**టి.జే.యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్**



మోటకొండూరు:జూన్ 27(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మోటకొండూరు మండల కమిటీ అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.

ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని శ్రీధర్ నాయక్**



సంస్థాన్ నారాయణపురం జూన్27(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని శ్రీధర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31 వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం దీనికి సహకరించినటువంటి మంత్రులకు,ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి పాల సంఘం చైర్మన్‌గా వీరయ్య




రాజపేట,జూన్27(నిజంచెపుతాం)

రాజాపేట మండలంలోని పారుపల్లి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ గా జు కంటి వీరయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.నూతన డైరెక్టర్లుగా చిన్నం బాలరాజు,రాంపల్లి నాగయ్యలను ఎన్నుకున్నారు. మా ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సహకార సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కాలే నర్సింలు, డైరెక్టర్లు యాకయ్య,మహేందర్,మహేష్, నాగేషమ్మ ,బిక్షపతి, వీరయ్య,రాపోలు లక్ష్మారెడ్డి, గౌరబక్కయ్య,సీతాల వీరయ్య,నవీన్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక(గెస్ట్ లెక్చర్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మిర్యాలగడ జూన్ 27 (నిజం చెప్తాం న్యూస్)



27-06-2024

పత్రికా ప్రకటన

**అతిథి అధ్యాపక(గెస్ట్ లెక్చర్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం**

కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ నందు ఈ క్రింద తెలియజేసిన సబ్జెక్ట్ లలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ (FAC) డా.బిక్షమయ్య గారు తెలియజేసారు. పీజీ లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులు అని తెలియజేసారు. నెట్ (NET) సెట్ (SET/SLET) పీహెచ్ డీ(PhD) లతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు వచ్చే నెల 03-07-2024 వ తేదీ సాయంత్రం 4:30 గంటల నిమిషాల లోపు కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు తెలియ జేస్తామని తెలిపారు.

**కళాశాలలోని ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు**

తెలుగు(telugu)- 01
వాణిజ్య శాస్త్రం(Commerce)- 02
కంప్యూటర్ సైన్స్(Computer science)- 01


Principal
K.N.M. Govt. Degree College
MIRYALGUDA

కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ నందు ఈ క్రింద తెలియజేసిన సబ్జెక్ట్ లలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ (%ఖీూజ%) డా. బి క్ష్మ వ ు య్ ు య తెలియజేసారు. పీజీ లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులు అని తెలియజేసారు. నెట్ సెట్ పీహెచ్ డీ లతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు జులై మూడవ తారీకు సాయంత్రం 4:30 గంటల నిమిషాల లోపు కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు తెలియ జేస్తామని తెలిపారు.

కళాశాలలోని ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు

తెలుగు 01 వాణిజ్య శాస్త్రం 02 కంప్యూటర్ సైన్స్ 01

# అదనపు కలెక్టర్ ను సత్కరిస్తున్న వంగపల్లి అంజయ్య స్వామి



యాదగిరిగుట్ట,జూన్ 27(నిజంచెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యాలయాల సందర్శన నిమిత్తమై గురువారం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జి గంగాధర్ సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థాపించిన గాంధీ విగ్రహ దాత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఎదురవడంతో అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అధికారుల సమక్షంలో డాక్టర్ వంగపల్లి అభినందించారు.కాచారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ ను డాక్టర్ వంగపల్లి అంజయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఏ సి ఎల్ పి,డిపిఓ,ఎంపీడీవో,ఎంపీఓ,పంచాయతీ సెక్రెటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా మళ్ళీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ చింతల దామోదర్ రెడ్డి

**న్యాయం గెలిచింది**

**కోర్టులో న్యాయానికి గౌరవం దక్కిందిలి**



చౌటుప్పల్ జూన్27 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ వ్యవసాయ పరపతి సంఘంలో గత కొన్ని నెలల నుండి

రాజకీయ ప్రేరేపిత ఉద్దేశంతో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మీద నిరాదారణ ఆరోపణలు చేస్తూ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులతో దామోదర్ రెడ్డిని సస్పెండ్ చేయిస్తూ పార్టీ మారాలని రాజకీయ క్రీడకు అధికార పార్టీ నాయకులు ప్రేరేపించడం జరిగింది. కానీ ఎక్కడ కూడా ప్రలోభాలకు తలొగ్గకుండా, బెదిరింపులకు లొంగిపోకుండా న్యాయాన్ని నమ్ముకొని నేడు మళ్ళీ సింగిల్ విండో చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ విండోలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా గత నాలుగు సంవత్సరాల నుండి రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డామని పేర్కొన్నారు.

అదేవిధంగా కొంతమంది అధికార పార్టీకి చెందిన నేతలు పార్టీ మారాలని లేకపోతే రాజకీయంగా ఇబ్బందుల గురి చేస్తామని హెచ్చరించారని తెలియజేశారు. రైతుల సంక్షేమం కొరకు నిస్వార్ధంగా సేవ చేసిన మేము నేడు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోబడి సస్పెండ్ చేశారంటూ పేర్కొన్నారు. న్యాయము మావైపు ఉంది కాబట్టి మళ్ళీ నేడు గెలిచి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని చెప్పారు. ఇకముందు కూడా అధికార పార్టీ నేతలు హుందాగా వ్యవహరించాలని తెలిపారు.ఇలాంటి నిస్సిగ్గు చర్యలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.... కచ్చితంగా రైతుల సంక్షేమం కోసం సింగిల్ విండో అభివృద్ధి కోసం పనిచేస్తామని, జిల్లాలోని రెండవ స్థానంలో సింగల్ విండో ను నిలబెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి మరియు మండల పార్టీ నాయకులు, టౌన్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజవంతముగా ముగిసిన ఆల్బండోజోలు కార్యక్రమం

**వైద్యాధికారి డాక్టర్ విజయ్**



మోట కొండూరు: జూన్ 27(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని ఉన్న 27 అంగన్వాడీ కేంద్రాలలోని, 21ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేటు పాఠాశాలల్లో 1 నుండి 19 వయస్సు గల 3060 మంది పిల్లలకు గురువారం రోజు మాప్ అఫ్ ది డే సందర్భముగా 256 మంది పిల్లలకు మొత్తం 3043 మంది పిల్లలకు ఆల్బండోజోలు టాబ్లెట్స్ మింగించి 99.5 శాతం వరకు పూర్తి స్థాయిలో కవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ.. కార్యక్రమానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్,ఆరోగ్య కార్యకర్తలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ,ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





**సూర్యాపేట మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి....**

## ఘనంగా ఏ యన్ ఎం పదవి విరమణ వీడ్కోలు



కరోన కష్ట కాలం లో గ్రామ ప్రజలకు చేసిన వైద్య సేవలు అభిన్న

పెన్ పహాడ్ జూన్ 27 నిజం చెబుతాం:

విధి నిర్వహణ లో అందరి మన్ననలు అందుకొని పదవి విరమణ పొందిన అనంతారం సబ్ సెంటర్ లో ఏ యన్ ఎం గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన జానమ్మ ను గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించి పట్టు చీరె అందజేశారు జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణ లో భాగంగా కరోన కష్ట కాలంలో సొంత ఆరోగ్య లను సొంత కుటుంబ సభ్యులను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు జానమ్మ దాదాపు 30 సంవత్సరాలు వైద్య సేవలు అందించారు అని అన్నారు వారి అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతగా నిలుస్తాయని తెలిపారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ డాక్టర్ స్రవంతి .సూపర్ ఇండెంట్ చంద్రశేఖర్ .ఎంపీటీసీ మామిడి రేవతి .పంచాయతీ కార్యదర్శి రాజేష్.మంగమ్మ.వెంకటరమణ.ఆశ.సబితా శ్రీలక్ష్మి. భేగం తదితరులు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ మండలంలో మూడు గ్రామాలకు మీసేవ కేంద్రాలు మంజూరు




ఏ పి ఎం అజయ్ నాయక్

పెన్ పహాడ్ జూన్ 27 నిజం చెబుతాం:

పెన్ పహాడ్ మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు మీసేవ కేంద్రాలు మంజూరు అయినాయని ఏపిఎం అజయ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్ పహాడ్, అనంతతారం, గాజుల మల్కాపురం, గ్రామాలకు కొత్త మీసేవ కేంద్రాలు మంజూరైనాయి మహిళా స్వయం సహాయక సంఘములో సభ్యురాలిగా ఉండి ఇంటర్ చదవడంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంలో సర్టిఫికెట్ కలిగిన మహిళలకు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదని ఆయా గ్రామ సంఘ బంధాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపినారు

## మత్తు తో జీవితాలు చిత్తు చేసుకోవద్దు ..యస్ ఐ యాధ వెందర్ రెడ్డి

మోతె జూన్ 26 ( నిజం చెపుతాం )



గ్రామాల్లో మత్తు కలిగించే గంజాయి డ్రగ్స్ ను తరిమి వేయాలని యస్ ఐ యాద వెందర్ రెడ్డి అన్నారు బుధ వారం మండల కేంద్రం లో జిల్లా లీగల్ సర్వీస్ అధారిటి హెల్త్ సిబ్బంది ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువతి యువకులు మత్తు తో జీవితాలు చిత్తు చేసుకోవద్దని గ్రామలలో ఏ లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సమాజ వ్యవస్థ పూర్తి గా ధ్వంసం అవుతుందని చెప్పారు చిన్న వయస్సు లో పిల్లలు గంజాయి డ్రగ్స్ పాన్ మసాలా గుట్కా ల బారిన పడకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ వస్తున్న వర్ష కాలం సీజన్ లో సీజనలో వ్యాధులకు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కమలమ్మ హెల్త్ అసిస్టెంట్ రవి కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద కిషోర్ ప్యారా లీగల్ వాలంటరీ లు గట్టి గుండ్ల రాము పి రాము బొడ్డు సాలయ్య పల్లెల లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్ డి పద్మ ఆశ కార్యకర్తలు లక్ష్మి ఉపాధ్యాయురాలు లక్ష్మి కామేశ్వరి కవిత ఉషా రాని తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో నూతన గ్రంథాలయం భవనం ప్రారంభోత్సవం



కోదాడ,జూన్27(నిజం చెపుతాం)

చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో బాపూజీ గ్రంథాలయం నూతనంగా 42 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురాతన భవనం తీసివేసి ప్రజలందరి సహకారంతో నూతన భవనం నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులు గ్రంథాలయంలో దొరికే పుస్తకాల ద్వారా గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించారన్నారు. రామాపురం క్రాస్ రోడ్ లో ఉన్న పోరస్ కంపెనీ యాజమాన్యం అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి వారు గ్రంథాలయం నిర్మాణానికి 25 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చి వారి యొక్క సేవ దృక్పథాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ పెద్దలు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన నిరుపేదలకు న్యాయ పద్ధతిలో భూమి పంపిణీ చేయాలి

**చేగువేరా యూత్ కమిటీ ఆర్గనైజింగ్ సభ్యులు దోసపాటి గణేష్**



గరిడేపల్లి జూన్ 27 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలోని పేద బీద కుటుంబాలకు కేటాయించిన భూమిని సరైన న్యాయ పద్ధతిలో పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలి అని ప్రభుత్వ అధికారులకు విన్నవించుకుంటున్నాను అని ఇప్పుడు ఒక్కొక్క ఇంట్లో మూడు కుటుంబాలు ఉండిఇబ్బందులు పడుతున్న పరిస్థితి గత ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమంలో విఫలం అయ్యింది. ఈ ప్రభుత్వం అన్న న్యాయం సమకూర్చందని కోరుకుంటున్నాము పంపిణీ కార్యక్రమం చేపట్టని ఎడల భూమి కబ్జాలకు గురవుతుంది ఓపెన్ ప్లాట్ లకు గవర్నమెంట్ స్థలానికి ఆనుకొని ఉన్న భూస్వాములు భూమిని ఆక్రమించుకొని గత ప్రభుత్వం చనువుతో దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకుంటున్నారు. అనే అనుమానం ప్రజల్లో మెలుగుతుంది ప్రజల భూమిని సర్వే నిర్వహించి వారికి పంపిణీ చేసి అట్టి భూమికి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నామని గరిడేపల్లి మండలంలోని తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బండ కవిత కి వినతి పత్రం అందించడం జరిగిందని రాయినిగూడెం గ్రామంలో కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ కి గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియజేస్తున్నామని ప్రజా సంఘాలు చేగువేరా యూత్ కమిటీ ఆర్గనైజింగ్ సభ్యులు దోసపాటి గణేష్ గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియా ముఖంగా ఆయన తెలియజేశారు.

## ఈసీసీఈ పై మూడు రోజులపాటు అవగాహన



కోదాడ,జూన్27(నిజం చెపుతాం)

నూతన జాతీయ విద్యా విధానం 2022లో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రతిష్టంగా అమలుపరచుటకు కోదాడ ప్రాజెక్టు సిడిపిఓ పారిజాత ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు శ్రీలత సూర్య కళ సూపర్వైజర్ మరియు సృజన అంగన్వాడి టీచర్లకు ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ)పై మూడు రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.మొదటి రోజులో భాగంగా గురువారం కోదాడ ప్రాజెక్టు కార్యాలయం నందు ప్రాజెక్టు పరిధిలోని కోదాడ మున్సిపాలిటీ మరియు మండలం అంగన్వాడీ టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ ట్రైనింగ్ లో పిల్లలకు అభివృద్ధి క్షేత్రాలు,అభ్యసన మూలాలపై అనగా పిల్లలకు ఆటపాటల ద్వారా ప్రకృతి సందర్శన ద్వారా వస్తువులను చూపిస్తూ పిల్లల నైపుణ్యాలను ఎలా డెవలప్మెంట్ చేయవచ్చునో అనే అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ లు సరిత ,రమణ పోషణ అభియాన్ టీం ఫరిద్,అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

## గ్రామానికి బిక్షం రెడ్డి చేసిన సేవలు మరువలేనివి



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 27 నిజం చెపుతాం

అన్నారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ గుండాల చే హత్య గావించబడిన పొగుల బిక్షం రెడ్డి వర్ధంతి సందర్భంగా.. వారి చిత్ర పటానికి పులా మాల వేసి, గ్రామస్తులు నివాళులర్పించడం జరిగింది. పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా..

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 27 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ కే సయ్యద్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు అలాగే మండల కేంద్రంలోని షేక్ లాల్ కుమారుడికి తలకు శస్త్ర చికిత్స జరిగింది వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, అక్కినపల్లి రాములు,ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, ఎస్కే హుస్సేన్, నారాయణదాసు వెంకన్న, అఫ్జల్, ఎండి జిలాని, వంశీ, కరీం, తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరులో మదర్ డైరీ సర్వసభ్య సమావేశం



కోదాడ,జూన్27(నిజం చెపుతాం)

చిలుకూరు మండలంలో చిలుకూరు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామని అన్నారు. రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలు అయినా అందరికీ వర్తించేలా చేస్తామని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. సంఘం కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన సురగాని యాదగిరి, ఉపాధ్యక్షులు రోశయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శిరీష నాగేంద్ర బాబు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, ఎంపీటీసీ రమణా నాగయ్య, మేనేజర్ అప్పా రావు, జనార్ధన్, దొడ్డ నారాయణరావు, డాక్టర్ పెంటయ్య, డాక్టర్ వీరారెడ్డి, బాబు, నెల్లూరు నాగేశ్వరరావు, వెంకటయ్య, బండి కాశయ్య, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అనుమతి లేని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూల్ ని తక్షణమే మూసివేయాలి

- **బుక్స్ యూనిఫామ్ రూమ్ సీజ్ కోదాడ ఎంఈఓ సలీం-**
- **సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కేశబోయిన మురళీకృష్ణ-**




కోదాడ,జూన్27(నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూలు తక్షణమే మూసివేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేశాయి. తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (టిఎస్ఏ)రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు టిఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ అధ్యక్షతన పలు విద్యార్థి సంఘాలు పాఠశాల ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశబోయిన మురళీకృష్ణ మాట్లాడు తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్ యూనిఫార్మ్ అమ్ముచున్నారు అంతే కాకుండా స్కూల్ యాజమాన్యం మా పాఠశాలలో (సిబిఎస్) సిలబస్ కలదని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని అన్నారు. ఈ పాఠశాలకు సిబిఎస్ సిలబస్ కు అనుమతి లేదని కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాట లు చెప్పి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. పాఠశాల అనుమతులన్నీ న్యూ విజన్ తో ఉంటాయి కానీ విద్యార్థులకు అమ్మే బుక్స్,కోట్,టై బెల్టు,యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిలా పాఠశాల పేరు మీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు.కావున అలాంటి పాఠశాలలను తక్షణమే మూసివేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేస్తున్నాయి. విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ సలీం షరీఫ్ పాఠశాలకు చేరుకొని బుక్స్,యూనిఫామ్ అమ్ముతున్న రూమ్ లకు తాళాలు తీయించి రూములలో ఉన్న బుక్స్ యూనిఫార్మ్ ఇతరత్రా వాటిని పరిశీలించి వీటిని ఎలాంటి విక్రయాలు జరపవద్దని రెండు రూములకు తాళాలు వేసి సీల్ వేసి సీజ్ చేసినారు. ఈ ధర్నాలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు,కాసాని వెంకటేష్,మేకల వీరేష్,పందిటి నవీన్ కుమార్,గుండా రామిరెడ్డి, నమృత్ లు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పదేళ్లుగా జరిగిన అవినీతిని ప్రశ్నించడమే కాంగ్రెస్ కౌన్సిలర్ల తప్పా



ముున్సిపల్ సాధారణ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల, ఎడ్ల గంగాభవాని, అనపర్తి రాజేష్ తదితరులుసూర్యాపేట మున్సిపాలిటీలో పదేండ్లలో 100 కోట్ల అవినీతి జరిగింది హరితహారం లో 15 కోట్లు రోడ్ల నాణ్యతలోపంతో పాటు డివైడర్లు వంటి కార్యక్రమాల్లో సుమారు 100కోట్ల అవినీతికేవలం బిఆర్ఎస్ పార్టీ 17 మంది కౌన్సిలర్లకే పట్టణ ప్రగతి నిధులు 5 లక్షల రూపాయలు కేటాయించారుఅవినీతిని ప్రశ్నించినందుకే మా 31 మంది కౌన్సిలర్లకు పట్టణ ప్రగతి నిధులు ఐదు లక్షలు కేటాయించలేదుబాల్యంలో డంపింగ్ యార్డులో 35 లక్షల రూపాయలు రోడ్ల పనుల్లో 10కోట్లు, హరితహారం లో 10 కోట్ల అవినీతిని ప్రశ్నించినందుకే నిధులు కేటాయించలేదు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పారిశుధ్య ఇతర సమస్యలకు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మూడు కోట్ల 35 లక్షల రూపాయల నిధులు కేటాయించడం పట్ల ధన్యవాదాలు మొత్తం 59 అంశాలలో 28 కలక్టర్ సెక్షన్ 6 కింద ఆమోదించారని చెబుతున్నారని అలాంటప్పుడు ఎజెండాలో ఎందుకు పెట్టాలని కనీసం ఫ్లోర్ లీడర్లకు అయినా సమాచారం ఇవ్వలేదువిలీన గ్రామాలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాల్సి ఉన్న పదేళ్లుగా ఎలాంటి నిధులు కేటాయించలేదు కేటీ అన్నార, రాయని గూడెం రోడ్డుకు 5కోట్ల రూపాయలు మంజూరు కాగా మాజీ మంత్రి బినామి డి ఎస్ ఆర్ అగ్రిమెంట్ చేసుకుని నేటికీ పనులు మొదలు పెట్టలేదు ఇదేమని ప్రశ్నిస్తే నిధులు మురికి పోయారని చెబుతున్నారుఅధికారులు కమిషనర్ చైర్మన్ అంతా వారే ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ కౌన్సిలర్లు చెప్పిన మాకు పనులు కావడం లేదు ఇటీవల వేసిన పాత జాతీయ రహదారికి ప్యాచ్ వర్క్ కోసం 13 లక్షలు పాత మున్సిపల్ కార్యాలయానికి మరో 30 లక్షలు, నూతన కలెక్టరేట్ రోడ్డుకు 20 లక్షలు కేటాయించి అవినీతికి పాల్పడ్డారు.

## మత్తు తో జీవితాలు చిత్తు చేసుకోవద్దు ..యస్ ఐ యాధ వెందర్ రెడ్డి



మోతె జూన్ 26 ( నిజం చెపుతాం )

గ్రామాల్లో మత్తు కలిగించే గంజాయి డ్రగ్స్ ను తరిమి వేయాలని యస్ ఐ యాద వెందర్ రెడ్డి అన్నారు బుధ వారం మండల కేంద్రం లో జిల్లా లీగల్ సర్వీస్ అధారిటి హెల్త్ సిబ్బంది ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువతి యువకులు మత్తు తో జీవితాలు చిత్తు చేసుకోవద్దని గ్రామలలో ఏ లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సమాజ వ్యవస్థ పూర్తి గా ధ్వంసం అవుతుందని చెప్పారు చిన్న వయస్సు లో పిల్లలు గంజాయి డ్రగ్స్ పాన్ మసాలా గుట్కా ల బారిన పడకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ వస్తున్న వర్ష కాలం సీజన్ లో సీజనలో వ్యాధులకు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కమలమ్మ హెల్త్ అసిస్టెంట్ రవి కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద కిషోర్ ప్యారా లీగల్ వాలంటరీ లు గట్టి గుండ్ల రాము పి రాము బొడ్డు సాలయ్య పల్లెల లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్ డి పద్మ ఆశ కార్యకర్తలు లక్ష్మి ఉపాధ్యాయురాలు లక్ష్మి కామేశ్వరి కవిత ఉషా రాని తదితరులు పాల్గొన్నారు

## ఆదోని లో ప్రతి పౌరుని రక్షణ నా బాధ్యత :- పార్ధ సారథి



ఆదోని జూన్ 27 (నిజం చెబుతాం) శుక్రవారం గ్రౌండ్ నట్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా అసోషియేషన్ సభ్యులు వ్యాపారం లో వారు ఎదుర్కుంటున్న సమస్యలను %మీూా% దృష్టికి తీసుకోని పోవడం జరిగింది. అందులో ముఖ్యంగా మా వ్యాపారం లో భాగంగా లారీలు బడుగులకు సంబంధించిన సమస్య,వైఎంకే పాఠశాల దగ్గర నల్ల గేట్ దగ్గర అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం కొరకు విన్నవించుకోవటం జరిగింది. దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ అతి త్వరలో లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ మరియు గ్రాండ్ నట్ వ్యాపారస్తులు అందరూ కలసి సామావేశం ఏర్పాటు చేసి, అక్కడే సమస్యల పరిష్కారించుకుందామని హామీ ఇచ్చారు. అలాగే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.అదే విధంగా ప్రతి వ్యాపారస్తుడు నిజాయితీ గా వినియోగ దారులను ఇబ్బందీ పెట్టకుండా మీరు వ్యాపారం చెయ్యాలని, మీకు ఏ కష్టం వచ్చిన ఖచ్చితంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసోషియేష్ పెద్దలు శరణప్ప, కే. తాతప్ప, కే. మల్లికార్జున తదితరులు పాల్గోన్నారు.



**సూర్యాపేట జిల్లా నూతన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు, పోతు భాస్కర్ గారు..**

## మోడరన్ కాలేజీ ఇంటర్ బెటర్మెంట్ స్టేట్ ర్యాంకర్స్ కి మినిస్టర్ సుభాష్ అభినందన



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 27.. నిజం చెపుతాం న్యూస్..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్ మెంట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించిన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన అభినందన సభలో అభినందించారు.ఈ సందర్భంగా మినిస్టర్ సుభాష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో ర్యాంకర్స్ గా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల కృషి అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి. వి. రావు మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి పట్టణంలో సరికొత్త చరిత్ర సృష్టించినట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ..ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను పి. భారతి 466, డి. నీరజ 465, బి. తరుణ్ కుమార్ 464,డి. శ్రీ అంజి 464, జి. సాయిదుర్గ 464, బి. జస్వంత్ 463, ఎస్ కీర్తన 463, కె. కీర్తిక 462, పి. వీరేంద్ర 462, పి. తనూజ –462,టి. సోఫియా 462, ఎం. మహతి 460, అలాగే బైపీసీ గ్రూపులో షేక్, అహ్మద్ అశ్వక్ 427, పి. ఎల్. ఎస్. శ్రావ్య 426, బి. చాందిని 421, పి. భవాని – 420, సిఈ సి లో కె. వి. వి. ఎస్. రమ్య దుర్గ 485, ఎం ఈ సి లో జి.వి డి. జయ చంద్రిక 484 మార్కులు సాధించారని తెలిపారు. విజేతలను మోడరన్ అధినేత లయిన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

## పొట్టిలంకలో బొజ్జాతారకం 85 వ జయంతి



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

కడియం మండలం పొట్టిలంక గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బొజ్జా తారకం జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ కోణాల లాజరు కేక్ కట్ చేసారు. రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్న రాజు మాట్లాడుతూ బొజ్జతారకం అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, కందికుప్ప పంచాయితీ, బొజ్జా వారి పేట లో బొజ్జా అప్పలస్వామి, మావుళ్లమ్మ దంపతులకు 1939 జూన్ 27వ తేదిన రెండవ సంతానంగా జన్మించారన్నారు . అదే జిల్లా రాజోలు తాలుకా, మామిడి కుదురు గ్రామానికి చెందిన బోయి భీమన్న, నాగరత్నం ల కుమార్తె విజయభారతి తో 1968 లో వివాహం జరగిందని పేర్కొన్నారు .ఆయన పుట్టింది అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినా భార్య విజయభారతి ఉద్యోగరీత్యా 1969 నుండి జీవిత మంతా తెలంగాణలో గడిపారన్నారు హైదరాబాద్ లోని హైకోర్టులో న్యాయవాదిగా చేస్తూ, తెలంగాణ ప్రాంతంలో అంబేద్కర్ యువజన సంఘాల ఏర్పాటు చేసి దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగినప్పుడు దళితులు చేస్తున్న ఉద్యమాలకు న్యాయకత్వం వహిస్తూ కోర్టులో న్యాయపోరాటం చేసేవారని తెలిపారు.కారంచేడు నరమేధం తర్వాత హైకోర్టు ప్రభుత్వన్యాయవాది పదవికి రాజీనామా చేసి దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యారని పేర్కొన్నారు.అప్పటినుండి లక్షింపేట దళుతలపై జరిగిన మారణకాండ వరకు అనేక పోరాటాలకు న్యాయకత్వం వహించిన, ప్రజా న్యాయవాది, అలుపెరుగని దళిత ఉద్యమ రథసారధిగా తారకం నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా చంటి బాబు, అంబటి రాజారత్నం, రేముల్లా ఏసు, కొల్లపు వీరన్న, బెల్లామను శివాజి, మొఘలపు రాజు, గుర్రం రాజు, గుమ్మడి అర్జున్, జక్కల నాని, బడుగు వెంకీ,యాళ్ల సురేష్, దాసి సంతోష్, నెల్లి నవీన్,పల్లి భీమరాజు,బడుగు యోహాను, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తి ఇస్తుంది.. శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు.



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిరం (సుబ్బ దాసు సత్రం) నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు దాదాపు 200 మందికి పాలు, బ్రెడ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. సాయి సేవలో దాతగా పట్టణంలోని పీఆర్టీ వీధిలోని ఎక్కాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి చూపెట్టెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి భజన మండలి సుబ్బ దాసు సత్రం వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అనంతరం వారికి ఆసుపత్రి ఉద్యోగులు, రోగులు తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు శేషాచారి, వెంకటేష్, వినోద్, రవి, జనార్దన్, కాకుమాను విద్యా సాగర్ పాల్గొన్నారు.

## విద్యతోనే మంచి భవిష్యత్తు వస్తుంది.. 25వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు.



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) విద్యతోనే మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని 25 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సికే పురములోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 121 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బ్యాగులు నోటుబుక్కులు తదితర విద్యాసామాగ్రిని టిడిపి నాయకుడు మాధవ రెడ్డి, హెడ్మాస్టర్ నాగప్ప కలిసి వారి చేతులు మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని, అంతేకాకుండా సమాజంలో ఒక మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కష్టపడి చదివే విద్యార్థులకు భవిష్యత్తు ఎల్లప్పుడూ మీ ముందుకు ఆహ్వానం చేస్తుందని తెలిపారు. కావున విద్యార్థులందరూ కూడా తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కగా చదువు నేర్చుకుని అందరికీ ఆదర్శప్రాయులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు ఫీడర్ అంబులెన్సులు



ప్రతి మారు మూల గ్రామానికి తాగు నీరు అందాలి

త్వరలో ఐటీడీఏ పాలక మండలి సమావేశం

పార్వతీపురం, జూన్ 27 (నిజం చెపుతాం) : గిరిజన గ్రామాలకు ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. త్వరలో ఐటీడీఏ పాలక మండలి సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. పాలన ప్రజల వద్దకు వెళ్ళాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ ఉండరాదని స్పష్టం చేశారు. రైతులు అడిగిన విత్తనాలు ఇవ్వాలని, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి సారించాలని, వాటికి చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విత్తనాలు, ఎరువులకు నిలబడి ఎండలో పడిపోయే పరిస్థితి ఉండరాదని ఆమె అన్నారు. పంట కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయాలని ఆమె అన్నారు. చివరి భూముల వరకు నీరు అందాలని ఆదేశించినట్లు చేశారు. తోటపల్లి నీటిని జూలై 1వ తేదీన విడుదలకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అంబులెన్సులు మరమ్మతులకు గురి అయితే వాటికి వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. డోలి పరిస్థితి ఎక్కడా ఉండకుండా చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమగు రహదారులపై కూడా దృష్టి సారించామని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు చెప్పారు. మందులు, వైద్యం అందక మరణించే పరిస్థితి ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. రిఫరల్ ఉండరాదని మంత్రి అన్నారు. గిరిజన గ్రామాలకు ఫీడర్ అంబులెన్సులు నడపనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ లకు సరఫరా చేసే గ్రుడ్లు, పాలు నాణ్యత కలిగి ఉండాలని మంత్రి అన్నారు. గిరి గోరు ముద్ద తిరిగి ప్రారంభం చేయుటకు యోచిస్తున్నమని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద చిన్నారులను పెట్టి యాచించడం జరుగుతోందని దాన్ని నివారించాలని ఆమె అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు, కంచాలు, గ్లాసులు, పుస్తకాలు అందించాలని ఆమె చెప్పారు. ప్రతి మారు మూల గ్రామానికి ముఖ్యంగా గిరి శిఖర గ్రామాలలో తాగు నీరు అందాలని మంత్రి అన్నారు. తాగునీరు అందని గ్రామం జిల్లాలో ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణాలు, నాణ్యత, లే అవుట్ స్థలాలుపై నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు ఆమె చెప్పారు. లే అవుట్ లపై జరిగిన అక్రమాలపై కమిటి వేసి చర్యలకు నిర్ణయం తీసుకుంటామని ఒక ప్రశ్నకు బదులిస్తూ తెలిపారు. పారాది కాజ్ వే కొట్టుకు పోవడంతో సాలూరు లారీలకు మక్కువ మీదుగా వెళ్ళుటకు అవకాశం కల్పించాలని సూచించామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి,

పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి.



ఆర్థిక సహాయం అందించిన బిజెపి కార్యాలయ సిబ్బంది.

ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) పట్టణంలోని మూడో వార్డుకు చెందిన గడ్డం శివ (36) గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కూటమి నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ మృతుని కుటుంబాలకు ఫోన్ ద్వారా పరామర్శించి సంతాపని తెలిపారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మృతుని కుటుంబానికి బిజెపి కార్యాలయ సిబ్బంది 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమల అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 27 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ కాల వ్యవధిలో మూడు సార్లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిన సీఎం రేవంత్ రెడ్డి.భేషజాలకు తావులేకుండా నల్లమల అభివృద్ధి కై నిరంతరం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి.రాజకీయ ప్రయోజనాల కంటే నల్లమల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీశైలం వెళ్లేందుకు వీలుగా ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు గురించి,మద్దిమడుగు వద్ద కృష్ణా నది పైన వంతెన నిర్మాణం గురించి,భూత్పూర్ - నాగర్ కర్నూల్ - అచ్చంపేట - మద్దిమడుగు - శ్రిగిరిపాడు రహదారిని జాతీయ రహదారిగా అప్ గ్రేడ్ చేయాలని,కల్వకుర్తి - సోమశిల - నంద్యాల రహదారి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని,నల్లగొండ - దేవరకొండ - అచ్చంపేట - బల్మూర్ - లింగాల - అంబటిపల్లి - కొల్లాపూర్ జాతీయ రహదారిగా గుర్తించాలని.ఫిబ్రవరి 20న ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసి పైన పేర్కొన్న అంశాలను వివరించిన సీఎం రేవంత్ రెడ్డి.మార్చ్ 4 న రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని కలిసి అమ్రాబాద్ టైగర్ రిజర్వులో ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు గురించి ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.జూన్ 26న ఢిల్లీ పర్యటనలో భాగంగా మరోసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసి పైన పేర్కొన్న అంశాలను మరోసారి ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్రం యొక్క సహకారంతో అతి తక్కువ కాలంలో నల్లమల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నల్లమల ప్రజానీకం.

## తెలంగాణ సమగ్రాభివృద్ధికి కీలకమైన రహదారుల విస్తరణ- సీఎం రేవంత్ రెడ్డి

**- హైదరాబాద్ నుంచి కల్వకుర్తి 4 లైన్ రోడ్ మంజూరు చేయండి.**

**- కల్వకుర్తి నుంచి నంద్యాల రోడ్డు పనులు వేగవంతం చేయాలి.**



కల్వకుర్తి జూన్ 27 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ సమగ్రాభివృద్ధికి కీలకమైన రహదారుల విస్తరణలో రాష్ట్రానికి అవసరమైన చేయూతను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ని కోరారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రోడ్ల విస్తరణకు సంబంధించి పలు ప్రతిపాదనలను అందించారు. 2024-25 వార్షిక ప్రణాళికలోనే ఈ రహదారులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విన్నవించారు.హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్యన నాలుగు లేన్ల జాతీయ రహదారిని ఆరు లేన్ల రహదారిగా మార్చే ప్రాజెక్టును తక్షణం చేపట్టాలని కేంద్ర మంత్రిని విన్నవించారు. అదేవిధంగా హైదరాబాద్ నుంచి కల్వకుర్తి కి 4లైన్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కల్వకుర్తి నుండి నంద్యాల రోడ్డు పనులు వేగవంతం చేయాలని రేవంత్ రెడ్డి నితిన్ గట్కారి తో కోరారు.

## యువకుడిని సన్మానించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం లోని లింగపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ యదుల్ అనే యువకుడు కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మరియు ఇంట్రెప్రెన్యూరే షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ 2024 లో సిల్వర్ మెడల్ సాధించినందున నారాయణఖేడ్ శాసన సభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిలి జిల్లా సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి తమ నివాసం వద్ద సన్మానించడం జరిగింది .. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, రమేష్ చౌహన్ ,శంకర్ ముదిరాజ్ మరియు లింగపూర్ గ్రామ నాయకులు పండరీ , అహ్మద్ , నారా బక్కప్ప , నారా నల్లప్ప , నారా సంగప్ప , జ్ఞానేశ్వర్ , బేతయ్య తదితరులు పాల్గొన్నారు

# పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడిలను అభివృద్ధి చేయాలి

**- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27 (నిజం చెపుతాం)పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని,జూలై నెలలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని, చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలు వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తించాలన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం








- **వాకథన్ లో పాల్గొన్న ఐఏఎస్ ఐపిఎస్,**
- **మత్తు పదార్థాల నిర్మూలన యువత బాధ్యత, సీపీ తరుణ్ జోషి ఐపీఎస్,**
- **ప్రభుత్వం, పౌరుల సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం: కలెక్టర్ శశాంక ఐఏఎస్,**
- **రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా వాకథాన్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్)అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం, సందర్భంగా గురువారం మహేశ్వరం జోన్ పరిధిలోని తుక్కుగూడలో రాచకొండ పోలీస్ కమిషనరేట్, మహేశ్వరం డీసీపీ ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు, సీనియర్ సిటిజన్స్ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ ఆధ్వర్యంలో నిషేధిత మత్తుపదార్థాలు మానవ అక్రమరవాణా వ్యతిరేక వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఐఏఎస్ తో పాటు కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ఇతర అధికారులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ, నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్నొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో కూడా రాచకొండ కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో "మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి నరేందర్ గౌడ్ ఇతర అధికారులు మరియు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణాలక్ష్మి చెక్కులను అందించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం):-నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి , మనూర్ , నగల్గిద్ద , నారాయణఖేడ్, నిజాంపేట్ ,సిర్గాపూర్ మండలలకి చెందిన 101 మంది కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందించిన శాసన సభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతు చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి అభినందనలు తెలిపారు ..లబ్ధిదారులు ఏ ఒక్కొరికి ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే నా వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు .ఎమ్ ఆర్ ఓ లకు సిబ్బంది కూడా కళ్యాణాలక్ష్మి అప్లై చేసే ప్రాసెస్ లో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలని ఆదేశించారు.ఇక పై బోగస్ అప్లికేషన్ లు నా దృష్టి కి వస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ,




మండలాల ఎం ఆర్ ఓ లు ,వివిధ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు ...

## మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్27(నిజం చెపుతాం):-నారాయణఖేడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్ కు ఇటీవల రోడ్ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని బుధవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు విటల్, కోషన్స్ సభ్యులు నవాబ్,లాయక్, పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ప్రభాకర్ కురుమ, ఉబేద్, మల్గొండ, గోపాల్,సాయి యాదవ్,అంబదాస్ తదితరులు ఉన్నారు.

## మెడిసిన్ విద్యార్థి చదువు కి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,(నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం లో సీటు సాధించిన పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్,ఉప్పల్ నియోజకవర్గం చిలుక నగర్ కి చెందిన గోపి శెట్టి చెన్న కేశవుల కుమారుడు శశి కుమార్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం జరిగింది.మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కేసిఆర్ చేతుల మీదుగా ఎర్ర వెల్లి ఫాం హౌస్ లో 60 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ కు సన్మానం




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని మహాత్మ జ్యోతి బాపులే స్కూల్, కాలేజీ లో పిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న హరిశ్వర్ రెడ్డి పదోన్నతిపై దిగ్వాల్ పాఠశాలకు ప్రిన్సిపాల్ గా వెళ్తుండడంతో గురువారం ఆయనకు గురుకుల సిబ్బంది సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గౌడ్ ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గురుకుల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికల ఆవిష్కరణ

**- రెండు లక్షలు రుణమాఫీ అమలు చేయాలి.**




భద్రాచలం జూన్ 27 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజూన్- 30 నా మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మిట్టపల్లి గ్రామం ఏ ఐ కె ఎం ఎస్ కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతుకు నాటి నుండి పాలకులు సున్నం పెడుతున్నారని దేశానికి రైతే వెన్నుముక అని పలుకుతూ ఆ వెన్నుముకను విరగగొడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నేడుతున్నారని అనేక ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దేశంలో రైతు అనే వానికి భరోసా లేకుండా పోయిందని బ్యాంకు రుణాలు అప్పుల బాధతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వ్యవసాయ సంక్షోభం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న కూలి ప్రజానీకం పై కూడా పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు బంధు తదితర రైతు సంక్షేమ పథకాలు పాలకులు హామీలకే పరిమితం చేశారని, రైతు బంధుతో రైతు బాగుపడింది లేదని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా అందించాలని కేంద్రంలో ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని దేశంలో వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ తరుణంలో జరిగిన గత ఉద్యమాలను సమీక్షించు కొని నూతన భవిష్యత్ కార్యాచరణ కై మహబూబాద్ పట్టణంలో జూన్ 30 న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని ఈ కౌన్సిల్ కు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ నాయకులు పునెం సమ్మన్న, నరసయ్య, తెల్లం రమేష్, కిన్నెర రామయ్య, సుక్కమ్మ, పునెం సుజాత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన పురుషోత్తపట్నం ప్రజా ప్రతినిధులు





భద్రాచలం జూన్ 27 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, చేతుల మీద నుంచి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి, బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ సొంత ఊరికి, మంచి పేరు తీసుకురావడమే కాకుండా, మంచి ఉద్యోగాన్ని కూడా సంపాదించి జీవితంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అంతేకాకుండా తల్లి తండ్రి,తర్వాతగురువు దైవం వీరి పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ మర్యాదలతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, బుద్ధా దేవి, వార్డు మెంబర్ బుద్దాసాగర్, ఉపాధ్యాయులు, బద్ది ప్రసాద్, వెంకటరమణ, మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తూము ప్రకాశరావు జీవితాన్ని నేటి యువత అనుసరించాలి




బోనకల్ జూన్ 27 (నిజం చెపుతాం) బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని పేదల కోసం అంకితం చేసిన అమరజీవి తూము ప్రకాశరావు జీవితాన్ని నేటి యువత అధ్యయనం చేసి అనుసరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. కలకోట రాయన్నపేట గ్రామాలలో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాష్ రావు 41 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత రాయనపేట గ్రామంలోని తూము ప్రకాష్ రావు భవన్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కలకోటలో ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. 1987వ సంవత్సరంలో మరణించిన తూము ప్రకాష్ రావు సహచరుడు కలకోట మాజీ సర్పంచ్ వెంగళ రాములు స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కలకోట రాయన్నపేట ఆలపాడు మోటమర్రి బ్రాహ్మణపల్లి రాపల్లి మల్లవరం సిరిపురం తదితర గ్రామాలలో భూ పోరాటంలో పాల్గొని వందలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర ప్రకాష్ రావుకి ఉందన్నారు. కలకోట నుండి రాయనపేట ఆ తర్వాత మోటమర్రి, రాయనపేట నుండి ఆళ్లపాడు రోడ్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆయన గుర్తు చేశాడు . 1969 లో వచ్చిన దివిసీమ తుఫానుకు కలకోట గ్రామం కొట్టుకుపోయినప్పుడు ఆయన సహచరులు కొంగరప్పయ్య , ఆర్.సి.యం చర్చి ఫాదర్ బాల ఆంటోను ,సహకారంతో , అప్పటి సీపీఐ శాసనసభాపక్ష నాయకులు మహమ్మద్ రజబ్ అలీ నిధులతో కలకోట ఎస్సీ కాలనీ నిర్మాణానికి పూనుకున్నారని ఆయన తెలిపారు. కలకోట గ్రామంలోని చేపల చెరువును దళితులకు దక్కించేందుకు తన సర్వసాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది అన్నారు. ఆయన చరిత్రను నేటి యువత అధ్యయనం చేసి ఆయన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా రామాంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు సతీమణి మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ, బతినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, సభ్యులు నీరజ, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగ ల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మనేని హనుమంతరావు, యంగల ఎలేష్ , ఏలూరు పూర్ణచంద్రావు, మరిదు ఈశ్వరమ్మ , తోటపల్లి ఆనందరావు, వల్లభైన వీరభద్రం, మాతంగి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం న్యూస్ జర్నలిస్టులకు పత్రికా రంగంలో వస్తున్న మార్పుల గురించి అవగాహన సదస్సు

**• సీఈవో క్రాంతి కుమార్**





జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్): నిజం చెపుతాం న్యూస్ సీఈవో కర్నాటి కాంతి కుమార్ ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టులను కలిసి పత్రికా రంగంలో వస్తున్న మార్పుల గురించి నిజం చెపుతాం న్యూస్ జర్నలిస్టులకు అవగాహన కల్పించుట కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని శ్రీనిధి వెంచర్స్ లో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నిజం చెబుతాం న్యూస్ చైర్మన్ కర్నాటి క్రాంతి కుమార్ పాల్గొని మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగు మూల స్తంభాల్లో మీడియా ఒకటని మీడియాను ఎవరూ అడ్డుకోలేరని ఉన్నతంగా ఎదగడానికి మీడియా ఎంతో ఉపయోగపడుతుందని సమాజంలో జరుగుతున్న ప్రతి విషయంపై జర్నలిస్టులకు అవగాహన ఉండాలని ప్రతి వార్త పై పట్టు ఉండాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ప్రభుత్వ పథకాల అమలు తీరులో లోపాలు గుర్తించగలగాలి ప్రభుత్వ అధికారుల పనిని పర్యవేక్షించాలి ప్రజాప్రతినిధుల దినచర్యను గమనించాలి మన ప్రాంతంలో ఉన్నటువంటి ప్రతి సమస్య మీద మన జర్నలిస్టులు స్వయంగా వెళ్లి పరిశీలనచేసి ఎవరికైతే అన్యాయం జరిగిందో వారి తరఫునుండి మన న్యూస్ పేపర్ ద్వారా వారి సమస్యను పరిష్కరించే విధంగా వారికి న్యాయం జరిగే విధంగా మన వృత్తి ధర్మాన్ని పాటించాలి అలా పరిశీలన చేసిన వార్తలను ప్రపంచానికి తెలియజేసిన వాడే నిజమైన జర్నలిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యూరో శ్రీనివాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ, ఖమ్మం జిల్లా స్టాపర్ యంగల గౌతమ్, ఖమ్మం జిల్లా స్టాపర్ కొండమీది శ్రీనివాసరావు, ఆయా మండలాల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం



భద్రాచలం జూన్ 27 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కుల ధ్రువీకరణ పత్రాల జారీలో రెవెన్యూ అధికారులు పెడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు తో చరవాణిలో మాట్లాడిన తీన్మార్ మల్లన్ననల్గొండ , వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు పిన్నింటి రాజశేఖర్ స్వగృహంలో ఉదయం తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షులు దనపనేని వెంకటేశ్వర్లు తీన్మార్ మల్లన్నకు శాలువా కప్పి సత్కరించగా, భద్రాచలం పట్టణానికి చెందిన కాపు నాయకులు ఆడబాల వెంకటేశ్వరరావు, తమ్మల వెంకటేశ్వరరావు లు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఫోటో ను బహుకరించారు. అనంతరం వైద్యులు పిన్నింటి కమల రాజశేఖర్ లు రాముల వారి ఉత్తరేణి, స్వామి వారి ప్రతిమలు, కల్యాణ తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు చదువుకునే తమ పిల్లలకు మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసే విషయంలో రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మల్లన్న దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన మల్లన్న వెంటనే ఆర్డీవో దామోదర్ రావు తో తన చరవానితో మాట్లాడారు. మున్నూరు కాపు కులస్తులకు ఇచ్చే సర్టిఫికెట్ల విషయంలో ఎటువంటి ఇబ్బందులకు గురి చేయవద్దని రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేయాలని తెలిపారు. తీన్మార్ మల్లన్న కలిసిన వారిలో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు పూదోట సూరిబాబు, బూర్గంపాడు, పినపాక, చర్ల మండలాల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు వారాల వేణు, బొడ్డు ఏసుబాబు, నాగభూషణం, కాపు నాయకులు ఎర్రం శెట్టి కృష్ణ, బండారు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా భూములు కబ్జాలు చేస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలను




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) కల్హేర్ మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డికల్హేర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రతి ఒక శాఖ అధికారులను నిబద్ధతో పని చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు..ఇక నుండి ఆకస్మిక తనిఖీ లు ఉంటాయి అని విధుల్లో జాగ్రత్త గా పని చేసుకోవాలని అన్నారు , ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయకూడదని వసూలు చేసినట్టు తెలిస్తే సహించబోమని అన్నారు ..ఎవరైనా భూములు కబ్జా చేసేతే వారిని ఎట్టి పరిస్థితిలో వదలను అని అన్నారు , ప్రభుత్వ భూమి ని రికార్డులు తారుమారు చేసి ఎవరెవరో పేర్ల మీద ధరణి లో ఎక్కించారని వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ..అనంతరం పదవీకాలం పూర్తయిన ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీ లను శాలువా కప్పి సన్మానించారు..కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జడ్పీటీసీ నర్సింహారెడ్డి , ఎంపీపీ గుర్రపు సుశీల ,ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు , జిల్లా కో ఆప్షన్ అలీ , వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి , ఎమ్ ఆర్ ఓ వెంకటేశ్వర రావు, ఎమ్ ఈ ఓ శంకర్ మరియు ఎంపీటీసీ పాల్గొన్నారు

# రామంతపూర్ వివేక నగర్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27,( నిజం న్యూస్)రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుంచి 10 వరకు కోటి యాభై లక్షలతో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు. కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు వరద నీరు తో ఎన్నో సంవత్సరాలు గా బాధపడుతున్న కాలనీ వాసులకు ఇయొక్క బాక్స్డ్రైన్ వల్ల ఎంతో మేలు జరుతుందని తెలిపారు. కార్పొరేటర్ తో పాటు ఈ కార్యక్రమం లో డిఇ నాగమణి, ఎఇ శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

# లాంగ్వేజ్ పండిట్. నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27(నిజం చెబుతాం)తేదీ 27-06-2024 రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ నుండి పి సురేఖ లాంగ్వేజ్ హిందీ పండిట్ నుండి స్కూల్ అసిస్టెంట్ హిందీ పదోన్నతి పొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోరేపల్లి మండలం మద్దూరు వెళ్లడం జరిగింది పాఠశాల బృందము ఉపాధ్యాయురాలకు వీడ్కోలు చేయడం జరిగింది 20 సంవత్సరాల పోరాట ఫలితంగా లాంగ్వేజ్ పండిట్ పోస్టులు అబ్రిడేషన్ కావడం జూనియర్ లాంగ్వేజ్ పండిట్ అందరికీ పదోన్నతి రావడం వలన ఆనందం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భారతి చేతుల మీదుగా రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మరియు హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ కృష్ణవేణి ప్రతాప్ శ్రీదేవి వీడ్కోలు పలకడం జరిగింది.

# కల్ప వృక్ష నారసింహస్వామి వారిని దర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**- కోరిన కోర్కెలు తీరుస్తున్న కల్పవృక్షనారసింహుడు.**



భద్రాచలం జూన్ 27 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కొలువైన కోరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నరసింహ సాలగ్రామమూర్తిని ఈరోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. ఆశఎమ్మెల్సీ ఎన్నికల ముందు మల్లన్న విజయం సాధించాలని వారి అనుచరులు కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కట్టడం జరిగినది.ఎమ్మెల్సీ గా గెలిచిన తరువాత నేడు భద్రాచలం వచ్చిన మల్లన్న స్వామివారిని దర్శించి ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకోవడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతి ఒక్కరూ బాగుండాలని, వర్షాలు సమృద్ధి గా కురిసి మంచి పంటలు పండాలని విద్య,వైద్యం వ్యవసాయ వ్యాపార రంగాలలో రాష్ట్రం ముందుకు సాగాలని స్వామి వారికి ముడుపు కట్టానని అన్నారు,ఆశ్రమం నిర్వాహకులు మల్లన్నకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించడం జరిగినది.వారితో పాటు వారి అనుచరులు సైతం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**- ప్రతి పాఠశాలకు స్కావెంజర్ నియమించాలి**
**- ప్రమోషన్ల అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి**
**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



బోనకల్ జూన్ 27 (నిజం చెపుతాం) బోనకల్ మండలంలోని జానకిపురం, రావినూతల బోనకల్ ఉన్నత పాఠశాలలను గురువారంనాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అదేవిధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమోషన్లు అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యా విధానం ద్వారా ఇంగ్లీషులో సంపూర్ణంగా మాట్లాడేందుకు కృషి చేయాలని ఆ దిశగా అడుగులు వేయాలని విద్యార్థులలో చైతన్యం కలిగించడం జరిగింది. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా బాధ్యత వహించాలని ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27( నిజం న్యూస్) ఉప్పల్ డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డిపరిశీలించారుగురువారం ఉప్పల్ విజయపురి కాలనీ గోవర్ధన్ రెడ్డి బ్యాట్మింటన్ అకాడమీ దెగ్గర లో 75 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనుల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. విజయపురి కాలనీ లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు చేపట్టినట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈ వసంత తెల్కల మోహన్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి,రవి కుమార్ గౌడ్. వర్కల మధన్ గౌడ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి. వెంకన్న .బాబు. కన్యమైన నరేష్పాల్గొన్నారు,

# గద నర్సింగ్ రావు కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్) అకాల మృతి చెందిన నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గద నర్సింగ్ రావు కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నర్సింగ్ రావు సోమవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో పరమేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ గౌడ్ ,మహేష్ యాదవ్ , నెమలి సునీల్ రెడ్డి నర్సింగ్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండ గ్రామం లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





రామగుండం జూన్ 27, (నిజం చెపుతాం) గురువారం రోజున రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా తాళ్ళ గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల లంబాడీతండ గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ, అదేశాల మేరకు,మంచిర్యాల డి.సి.పి భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని ,కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు,గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ... మరియు షీ టీమ్ , డయల్ 100 గురించి అవగాహన కల్పించడ%శీ% జరిగింది.ఇట్టి కార్యక్రమం లో బెల్లంపల్లి రూరల్ సి.ఐ. అఫ్జలొద్దిన్ తో పాటు సర్కిల్ ఏస్.ఐ లు నరేష్, రమేష్, ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు 120 మంది హాజరైనారు.

## ఆదర్శవాణి ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు విచ్చలవిడిగా అమ్మకం పై స్పందించిన ఏఐఎఫ్‌డిఎస్

**- ఏఐఎఫ్ డీఎస్ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీసులో అధికారికి వినతి పత్రం అందించిన**

**- ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**







నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 27(నిజం న్యూస్ ) స్థానిక నల్లబెల్లి మండలం లో ఆదర్శవాణి ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా పుస్తకాల అమ్ముతున్నారని ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ) ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు తనిఖీ చేయడం జరిగింది ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా ఆదర్శ వాణి పాఠశాలలో విచ్చలవిడిగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు స్కూల్లో పెట్టి అమ్ముతున్నారు తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయి దీనిపై ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్ పాఠ్యపుస్తకాలు అమ్మ కూడాదని మండిపడ్డారు. ఒక దిక్కు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ అమ్మ కూడ దని నిబంధనలు చెబుతుంటే వాటిని తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాల లు విచ్చలవిడిగా ఇష్టమున్న ధరలకు విద్యార్థులకు అమ్ముతున్నారు తక్షణమే ఉన్నత అధికారులు స్థానిక ఎంఈఓ వెంటనే స్పందించి ఇలాంటి పాఠశాల పైన పర్యవేక్షణ కొనసాగించి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## అనుభవం మరియు అర్హులైన కాంట్రాక్టర్లకు సివిల్ పనులు కేటాయింపు




రామగుండం జూన్ 27, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియా, సింగరేణి సంస్థ జీవో-59 ప్రకారం అర్హులైన మరియు అనుభవం ఉన్న కాంట్రాక్టర్లకు సివిల్ పనులు కేటాయిస్తామని రామగుండం సింగరేణి సంస్థ ఆర్జీ-వన్ పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ తెలిపారు ఎస్సీ, ఎస్టీ వడ్డెర, సగర సామాజిక వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు సివిల్ పనులు నిర్వహించేందుకు అర్హులున్నారు. జూలై-1 నుంచి సివిల్ పనులు కేటాయిస్తామని పేర్కొన్నారు. రూపాయలు. కోటి ఖర్చు అయ్యే పనులకు అనుమతి ఇస్తామని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నూతన చట్టాలపై అవగాహన అవసరం







**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్,ఐపిఎస్.**

**- కమీషనరేట్ పోలీసులకు ముగిసిన నెల రోజుల శిక్షణా తరగతులు**

రామగుండం జూన్ 27, (నిజం చెపుతాం) దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) అన్నారు.భారతీయ న్యాయ సంహిత(బి ఎన్ ఎస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీ ఎన్ ఎస్ ఎస్),భారతీయ సాక్ష్యా అధినియం-2023పై పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలలోని పోలీస్ అధికారులు,సిబ్బందికి నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు ఈరోజుతో ముగిశాయి.అడిషనల్ డిసిపి రాజు అధ్వర్యంలో .... కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్,ఐపిఎస్, (ఐజి) హాజరై అధికారులు,సిబ్బంది తో మాట్లాడారు. జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమలులోకి వస్తున్నాయని అన్నారు.ప్రతీ పోలీస్ అధికారి,సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు.కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి,శిక్షణా తరగతుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు.నెల రోజులపాటు సమయపాలన పాటిస్తూ,అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన ఎసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, సంతోష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పి.వంశీకృష్ణ,బి శ్రీనివాస్,కే రాము, ఏ సంతోష్, కే శ్రీనివాస్, కానిస్టేబుల్, కే తిరుపతి,ఎన్.శ్రీనివాస్ లను సిపి ప్రశంస పత్రాలు అందచేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్స్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత**

**- కృతజ్ఞతలు తెలియచేసిన లబ్ధిదారులు**

**- పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వచ్చే నెల ఆగస్టు వరకు పొడిగింపు**

**- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**





నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 27(నిజం న్యూస్ )- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా, క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరిగింది.- పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉంది.- అందులో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకల నాగరాజు, అదేవిధంగా దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన మైనాల బాబు రావు ల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ. 4 లక్షల (ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున) చెక్కులను నేడు వారికి నల్లబెల్లి మండలంలోని పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది.- ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి, అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది.- పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వచ్చే నెల ఆగస్టు వరకు పొడిగింపు చేయడం జరిగింది. అని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.- చెక్కులను అందుకున్న లబ్ధిదారులు కేసీఆర్ గారికి, మాజీ ఎమ్మెల్యే పెద్ది గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, సుకినే రాజేశ్వర్ రావు, ఎంపిటిసిలు: జగన్, మాజీ సర్పంచ్ లు: కొడారి రవి, వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి,గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు: వంగేటి అశోక్, కొమాండ్ల గోపాల్ రెడ్డి, ఈర్ల నర్సింహ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**- బండ్ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి.**





ఏటూరునాగారం(ములుగు)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పసాద్ స్కీం లో భాగంగా మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామలోని ప్రసాద్ స్కీం లో మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ నిర్మాణ పనులను, రాపప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10 ఎకరాల స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ - 2, సెక్యూరిటీ క్యాబిన్ - 2, కాంపౌండ్ వాల్ %ద% అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రామప్ప సరస్సు ను సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరస్సు మత్తడి పరిశీలించి వరదల నేపద్యం లో అధిక వరదలను ఎలా నియంత్రణ అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బండ్ వైండి%శీ%గ్, సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక ఎం పి ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నీటిపారుదల శాఖ డి.ఈ. రవీందర్ రెడ్డి, టూరిజం శాఖ డి ఈ రామకృష్ణ, ఏ ఈ విజయ్, తహసిల్దార్ సదానందం, ఎం పి డి ఓ రాజు, ఎం పి ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ హనుమకొండ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



వరంగల్ ప్రతినిధి మే 27 నిజాం న్యూస్ వరంగల్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం 28 న వరంగల్ హనుమకొండ జిల్లాలో పర్యటంచనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగే వన మహోత్సవంలో పాల్గొంటారు . స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ భూగర్భ డ్రైనేజీ రింగురోడ్డు మామునూరు ఎయిర్పోర్ట్ కాళోజి కళాక్షేత్రం తదితర అంశాలపై చర్చిస్తారు. మరియు కాకతీయ మెగా జౌళీ పార్కును స్పందించనున్నారు నయీమ్ నగర్ నాలా తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రి స్పందించనున్నారు. తర్వాత ఉన్నంత అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తారు ని అధికారులు ప్రజా ప్రతినిధులు తెలపడం జరిగింది

## పాఠశాల అభివృద్ధిపనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ.**



ఏటూరునాగారం(వెంకటాపూర్)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ వెంకటపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.


## మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాట్లను సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి మే 27 (నిజం న్యూస్ ) వరంగల్ 28 శుక్రవారం రోజున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును స్పందిస్తారని పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్కులోని మౌలిక వసతులు కల్పనపై టి ఎస్ ఐ ఐ సి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఏజెన్సీ గ్రామాల్లో ఇంటింటి ఫీవర్ సర్వే





ఏటూరునాగారం(కన్నాయిగూడెం)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మారు మూల ఏజెన్సీ ప్రాంతమైన కన్నాయిగూడెం మండలంలోని భూపతిపురం గ్రామంలో జ్వర కేసులను నివారించడానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ స్థానిక ఆశ వర్కర్ల తో కలిసి ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు, బాధితుల నుండి రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షల అనంతరం డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ జ్వర భాదితులను గుర్తించి మందులు అందించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించి జ్వర నివారణకు పలు సూచన సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆశ వర్కర్లు ఉన్నారు.

## సీసీ రోడ్డు, భుగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి, 27 జూన్ ( నిజాం న్యూస్ ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి గ్రామం లో రూ.30.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మరియు రాజీవ్ నగర్ లో రూ.15.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను మరియు భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు,శ్రీనివాస్, ప్రభాకర్,మురగ,మన్నేరమేష్,రంగస్వామి, చిన్న శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మల్లేష్,గోపన్ పల్లి ,రాజీవ్ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై కఠిన చర్యలు

**- డ్రగ్స్ సరఫరా చేసిన అమ్మిన కొన్న శిక్షార్హులు.**
**- రాచకొండ కమిషనర్ తరుణ్ జ్యోతి.**
**- కలెక్టర్ శశాంక్.**








మహేశ్వరం, జూన్ 27 నిజం, న్యూస్ ప్రతినిధి: మత్తు పదార్థాలు అమ్మిన కొన్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని రాచకొండ కమిషనర్ తరుణ్ జ్యోషి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో మత్తు పదార్థాలపై యువతకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక్, పోలీస్ అధికారులతో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారిపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన అన్నారు. నేటి సమాజంలో డ్రగ్స్ మహమ్మారి పట్ల యువత పెడదారి పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. డ్రగ్స్ మత్తు పదార్థాలను కూకటి వేళ్ళతో కూల్చి వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ దేశంలో డ్రగ్స్ మహమ్మారి చాప కింద నీరుల పుట్టుకొస్తుందని ఆయన అన్నారు. దీనిని మొదట్లోనే అంతమొందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. దానికి మన వంతు సహకారం అందించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్వహించవచ్చునని ఆయన అన్నారు. ఈ యొక్క యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. యువత ప్రజల సహకారంతో డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి సునీత రెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, ఏసీపీ లక్ష్మీ కాంత్ రెడ్డి, కమిషనర్ వెంకటరామ్, తాసిల్దార్ విజయలక్ష్మి, మేనేజర్ పర్వతాలు, సిఐలు వెంకటేశ్వర్లు, సీతారాం, పోలీస్ సిబ్బంది యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇర్విన్ ను మండల కేంద్రంగా ప్రకటించి ఏడాది గడిచినా అతిగతి లేదాయే

**- అధికారికంగా ప్రకటించి ఏడాది దాటినా ఏర్పాటు కానీ ఇర్విన్ కొత్త మండలం..**
**- ప్రభుత్వాలు ఇచ్చే అధికారిక జీవోలకు విలువ లేదా..**
**- ప్రభుత్వాలు ఇచ్చే జి ఓ లను ప్రజలు నమ్మాలా వద్దా..**




మాడ్గుల జూన్ 27 (నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్రంగా ప్రకటించి నేటితో ఏడాది గడుస్తున్న అతిగతి లేదాయే అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.గత ప్రభుత్వం నూతంగా జిల్లాలు,మండలాలు ఏర్పాటు చేసిన విషయం విధితమే.అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేయాలని ఇర్విన్ గ్రామ యువకులు,గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు,ఆందోళన కార్యక్రమాలు చేపట్టి గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు,ఎమ్మెల్యేకు, అధికారులకు వినతిపత్రాలు అందజేసిన విషయం మండల ప్రజలందరికీ తెలిసినదే.ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ మండల కేంద్రంగా ప్రకటించలేదు.అయినా ఇర్విన్ ప్రజలు,యువకులు మండల కేంద్రంగా ప్రకటించాలని అధికారులకు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేస్తూనే ఉన్నారు.గ్రామస్తులు,యువకులు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు గత బిఆర్ ఎస్ ప్రభుత్వం తలోగ్గి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని కొత్త మండలాలు ఏర్పాటు చేస్తున్నమని అందులో ఇర్విన్ గ్రామాన్ని కూడ మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామని గత ఏడాది జూన్ 28 న ప్రభుత్వం అధికారిక ప్రకటన మొత్తం విడుదల చేసి 15 రోజుల్లో అభ్యంతరాలు,సూచనలు చెప్పండి అని ప్రకటించిన విషయం మండల ప్రజలందరికీ తెలిసినదే.గతంలో ప్రభుత్వం ప్రకటించిన కొన్ని నూతన మండలాలుగా ఏర్పాటు చేశారు.కానీ ఇర్విన్ మాత్రం మండల కేంద్రంగా ప్రకటించలేదు.ఇర్విన్ మండల కేంద్రంగా తుది ప్రకటన చేయకపోవడంతొ ఇర్విన్ గ్రామ యువకులు ప్రజలు అప్పటి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసి. గత సంవత్సరం నవంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి గ్రామం నుండి అత్యధిక ఓట్లు వేసి గెలిపించడం జరిగింది. ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు నడుస్తున్న ఇంతవరకు ఇర్విన్ మండలం గురించి ప్రభుత్వం చర్చించకపోవడం బాధాకరమని గ్రామ యువకులు,ప్రజలు అనుకుంటున్నారు. మాడ్గుల మండల ప్రజాప్రతినిధులకు ఇర్విన్ మండల ఏర్పాటు కావడం ఇష్టం లేదని,అందుకే వాళ్ళు మా మండలం గురించి ఏ మాత్రం మాట్లాడటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామాల వాళ్ళు మండలం ఏర్పాటు అభ్యంతరం వ్యక్తం చేసిన వాళ్ళ మాటలకు ప్రజాప్రతినిధులు విలువ ఇస్తున్నారేమో,మరి కావాలని పోరాటం చేసి గెజిట్ తెప్పిచ్చుకున్న వాళ్లకు విలువ లేదా అని గ్రామ యువకులు ప్రశ్నిస్తున్నారు.? మా మనోభావాలు అర్థం చేసుకువాలి కదా అని గ్రామ ప్రజలు యువకులు అంటున్నారు.ఇకనైనా ఇర్విన్ మండలానికి మండల ప్రజా ప్రతినిధులు సహకరించి నూతన మండలం ఏర్పాటు చేసేలా కృషి చేస్తారా మండల ప్రజా ప్రతినిధులు అడ్డు తగులుతారా గ్రామస్తులు వేచి చూడాల్సిందే.

## జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డినీ కలిసిన అందెల కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, 27 జూన్ ( నిజాం న్యూస్ ) :- ఈరోజు జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి నీ శ్రీ అందెల కుమార్ యాదవ్ బ్రదర్స్ యూత్ అసోసియేషన్ కార్యవర్గ ముఅందెల కిరణ్ యాదవ్, విజయ్ రాజు, కే విజయ్ యాదవ్, సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా %ఓ.ఎ%. ఉపేందర్ రెడ్డి ని సన్మానించడం, నూతనంగా ట్రాన్స్ఫర్ అయి డ్యూటీ జాయినయిన జోనల్ కమిషనర్ నీ కలిసి శేరిలింగంపల్లి సమస్యలను సంక్షేమ విషయాల గురించి చర్చించడం కూడా జరిగింది శేరిలింగంపల్లి హైటెక్ సిటీ అయినను కొన్ని పేద బస్తీలు మరియు లంబాడి తండాలు పేదలు నివసించే మురికివాడలు కూడా ఉన్న ప్రదేశం హైటెక్ సిటీ, , మాదాపూర్ కొండాపూర్ దుర్గం చెరువు లాంటి ధనిక ప్రాంతాలు కూడా ఉన్న ను పేదల బస్తీలు కూడా ఉన్నాయి. ఇక్కడ యూత్ గురించి పీజేఆర్ స్టేడియం ఉందని సరి అయిన సదుపాయాలు కల్పించి క్రీడలు యోగా మరియు స్పోర్ట్స్ వాలీబాల్ బ్యాట్మెంటన్ ఫుట్బాల్ లాంటి గేమ్స్ యూత్ కొరకు ప్రోత్సహించాలని శ్రీ ఉపేందర్ రెడ్డి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొని పోవడం జరిగింది. లైబ్రరీ ఫెసిలిటీ లేక యువత కొంతమంది అసౌకర్యానికి గురి అవుతున్న మాట నిజం అందుకని దయచేసి తారా నగర్ లైబ్రరీ పునరుద్ధరించాలని పాత మున్సిపల్ ఆఫీస్ గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉన్న లైబ్రరీని అభివృద్ధి పరచాలని సిరి లింగంపల్లి అన్ని బస్తీలలో లైబ్రరీ ఫెసిలిటీ కల్పించాలని, యువతకు కోచింగ్ గురించి కొన్ని సౌకర్యాలు కూడా ప్రభుత్వం ద్వారా కల్పించాలని కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ స్పందించి నాకు కొంత సమయం కావాలని స్టడీ చేసి ప్రజాసేవలో నిమగ్నమై అందరికీ సహాయం చేయటానికి ప్రయత్నిస్తాను అని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో జై బిసి ఐక్యవేదిక రాష్ట్ర యువత అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ తో పాటు బ్రదర్స్ అసోసియేషన్ కార్యవర్గం సంఘ సభ్యులు ఏ కిరణ్ యాదవ్ విజయ్ రాజు కె విజయ్ యూత్ సభ్యులు పాల్గొని మర్యాదపూర్వకంగా సన్మానించి గౌరవించడం జరిగింది.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- ఎంపీడీవో శైలజా రెడ్డి.**





మహేశ్వరం, జూన్ 27 నిజం, న్యూస్ ప్రతినిధి : పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారం నాగిరెడ్డిపల్లి గ్రామాలలో అభివృద్ధి పనులపై ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. తడి, పొడి చెత్తలను వేరుచేసి డంపింగ్ యార్డ్ లో వేయాలని అని ఆమె అన్నారు. గ్రామాలలో నర్సరీలను కాపాడాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఉన్న పెండింగ్ పనులను దసరా వారిగా చేపట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పరిమళ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి గ్రామ సభలో వచ్చిన అంశాలపై వెంటనే స్పందించిన ఎంపీడీవో ఉమాదేవి






గుమ్మడిదల జూన్ 27(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభలో పంచాయతీ ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్న ఎంపీడీవో ఉమాదేవి దృష్టికి గ్రామంలోని వీరభద్ర నగర్ కాలనీలో పలు సమస్యలను గ్రామస్తులు తెలుపగా గురువారం రోజున వీరభద్ర నగర్ కాలనీనీ సందర్శించి పరిశుభ్రతపై మరియు పలు ఇళ్లల్లో ఉంటున్న ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ గ్రామ సభలో ఇతర రాష్ట్రాల వారివల్ల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని,వారిపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరగా ఈ రోజు కాలనీ నీ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పోలీసు వారితో సందర్శించామని ,ఇక్కడ స్థానికుల ఇళ్లల్లో నివాసము ఉంటున్న వారి వివరాలను తెలుసుకొని వారికి సంబంధించిన గుర్తింపు కార్డులను తమ వద్ద ఉంచుకోవాలని వారి నుంచి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇల్లు అద్దెకు ఇచ్చిన వారి పూర్తి బాధ్యత వారి ఇంటి యజమానిపై మరియు కాంట్రాక్టర్ల పై ఉంటుందని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వారికోసం గ్రామపంచాయతీ సిబ్బంది కైనా పోలీసువారి కైనా తెల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎ ఎస్ ఐ డి.ఎస్ రాజు, ఎంపిటిసి నాగేందర్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురభి కుమార్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దు









చేవెళ్ల, జూన్27 (నిజం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 185లో 26 ఎకరాల 36 గుంటలలో యస్ఆర్ మినరల్స్ సంస్థ వారు మైనింగ్ కోసం దరఖాస్తు చేశారు. దీనిపై మైనింగ్ ప్రాంతంలో గురువారం బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అధ్యక్షతన ఎన్విరాన్మెంటల్ ఈఈ శ్రీవాస్తవ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల తహశీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు మైనింగ్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకించారు. 'మాకొద్దు ఈ మైనింగ్' అంటూ గ్రామ ప్రజలు నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకొని ఆందోళన చేపట్టారు. ఇప్పటికే అనుమతించిన మైనింగ్ లీజులు కూడా రద్దు చేయాలని అధికారులను కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మైనింగ్ అనుమతులు ఇవ్వడం వల్ల ఇక్కడి ప్రాంతమంతా కలుషితమవుతుందని, అటవీ సంపదకు, పశువులు, గొర్రెలు, మేకల మేతకు ఇబ్బంది కలుగుతుందని, మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణానికి పంటపొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మైనింగ్ తవ్వకాలతో భవిష్యత్తులో గ్రామం ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని హెచ్చరించారు. అనంతరం అధికారులకు గ్రామ సభ ద్వారా తీర్మాణాలు చేసిన పత్రాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ.. యస్ఆర్ మినరల్స్ మైనింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు తెలిపిన నివేదికలను పర్యావరణ అనుమతుల కోసం ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ చేస్తే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, గ్రామ ప్రజలు మైనింగ్ వద్దని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, దాని ప్రకారమే మైనింగ్ కు అనుమతులు ఇవ్వదని, అనుమతులిస్తే ఒప్పుకోనేది లేదని, గ్రామ ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకుండా కాదని అనుమతులు ఇస్తే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకుడు దేవేందర్ మాట్లాడుతూ.. అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ లో లాటరైట్ తర్వాత బసల్ట్ తవ్వకాల కోసం పర్యావరణ అనుమతుల నిమిత్తం రెండేళ్ల క్రితం ఇదే మాదిరిగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో బసల్ట్ తవ్వకాలకు ఏలాంటి అనుమతులు ఇవ్వవద్దని తెలిపారు. కానీ ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకుండా మైనింగ్ నిర్వహకులు బసల్ట్ తవ్వకాలు ఎలా జరుపుతున్నారో అధికారులు చెప్పాలని ప్రశ్నించారు. మళ్లీ కొత్తగా మైనింగ్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను కాదని అనుమతులు ఇస్తే ఊరుకునేది లేదని, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామ మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బాబు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కుల పంపిణీ




భైంసా,జూన్ 27 (నిజం చెపుతాం) శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో పాలసీలు కలిగి ఉండి వివిధ కారణాల రీత్యా మరణించిన వారి కుటుంబ సభ్యులకు నిర్మల్ జిల్లా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా మంగళవారం భీమా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా భీమా కలిగి ఉండాలని అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దకి ఏదైనా జరిగితే జీవిత భీమా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలియజేశారు. లబ్ధిదారులతో చర్చించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ముధోల్ మండలం అష్ట గ్రామానికి చెందిన బ్యాగరి రవి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసి ఇటీవల మరణించగా నామినీ అయిన ఆయన భార్య విజయ కు రూ. 3,81,000 మరియు భైంసా మండలం వానల్ పాడ్ గ్రామానికి చెదిన బలిజ రాము శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ చేసి మరణించగా నామిని అయినా ఆయన భార్య లక్ష్మి కి రూ. 1,36,815 ల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎ.జి.యం. జి.సతీష్ కుమార్, డి.యం. అయిట్ల రాకేష్ , మేనేజర్ కె.రవి ,సురేష్, కృష్ణ , రాజు, ఉద్యోగులు, డెవలప్ మెంట్ ఆఫీసర్ జెట్ల నారాయణ మరియు సేల్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## కుక్కే శ్రీ సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




వేములవాడ, జూన్ 27, (నిజం చెవుతాం)కర్నాటక రాష్ట్రంలోని దక్షిణ కన్నడ జిల్లాలోని సుప్రసిద్ధ క్షేత్రమైన కుక్కే శ్రీ సుబ్రమణ్యస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్. వారిని ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## రాజన్న ఆలయానికి 35 లక్షల విరాళం

**- అందజేసిన దాత సికింద్రాబాద్ వాస్తవ్యులు గల్లా గుండయ్య**
**- నిత్యాన్నదాన ట్రస్ట్ కు 25 లక్షలు విరాళం**
**- గోషాలకు 10 లక్షల విరాళం**



వేములవాడ,జూన్ 27,(నిజం చెపుతాం)సికింద్రాబాద్ వాస్తవ్యులు గల్లా గుండయ్య శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరము స్వామివారి అన్నదాన ట్రస్ట్ కు 25 లక్షలు మరియు గోశాల గోశాలకు 10 లక్షల విరాళము ఆలయ ఏఈఓ ప్రతాప నవీన్ , ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములకు అందజేశారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వారి కళ్యాణోత్సవము





వేములవాడ జూన్ 27 (నిజం చెపుతాం) రాజన్న అనుబంద దేవాలయమైన శ్రీవేణుగోపాలస్వామి ఆలయమునందు లోకకళ్యాణార్థం తేది:23-06-2024ఆదివారంనుండితేది:27-06-2024గురువారంవరకు లోకకళ్యాణార్థం అధ్యయనోత్సవాలు మరియు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవము -భక్తోత్సవము సందర్భంగా ఈరోజు ఉదయము6.30 ని.ల నుండి శ్రీస్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము,అర్చన సాయంత్రం గం.4.05 ని.ల నుండి తొళ్ళెర్కము, ద్రావిడవేదపారాయణము నీరాజనము మంత్రపుష్పము శ్రీరుక్మిణీసత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారి కళ్యాణోత్సవము ఆలయ అర్చక స్వాములు వైభవంగా నిర్వహించారు,కన్యాదాతలుగా బురుగడ్డ అనూష కిషన్ లు వ్యవహరించారు భక్తోత్సవము జరుగును తదుపరి పూర్ణాహుతి -సదస్యం తీర్థప్రసాద వితరణ చేసిన అనంతరం రాత్రిగం.8.30ని. అనుండి ఏకాంత సేవతో ఉత్సవ సమాప్తి జరుగును,తీర్థ ప్రసాద వితరణ జరుగును. ఈకార్యక్రమంలో ఏ ఈ ఓ హరికిషన్ ,పర్యవేక్షకులు గుండి హరిహారనాథ్ నక్క తిరుపతి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## సంస్కృత కళాశాల నూతన విద్యార్థులతో క్షేత్ర పర్యటన



వేములవాడ,జూన్ 27,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సంస్కృత కళాశాలలో నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులకు వేములవాడ క్షేత్ర మహాత్మ్యం, చరిత్ర, దేవాలయాల ప్రాశస్త్యాన్ని తెలియచేయడానికి గాను వేములవాడలోని ప్రధాన దేవాలయాలను సందర్శింపజెస్తూ అక్కడి విశేషాలను, చారిత్రక ప్రాధాన్యతలను వివరిస్తూ విద్యార్థులతో క్షేత్ర పర్యటన. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి ఆదేశాల మేరకు కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ సందెవేని తిరుపతి, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ చంద ప్రకాశ్, శ్రీరిషలు మరియు నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులకు పాల్గొనడం జరిగింది.

## రాజన్న గోశాలలోని కోడెలకు మెగా మెడికల్ క్యాంపు



వేములవాడ,జూన్ 27,(నిజం చెపుతాం)రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ మంత్రి ప్రగడ హనుమంతరావు ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ సూచనల మేరకు గురువారం రోజున ఆలయ తిప్పాపురంలోని గోశాలలో నున్న కోడెలను మెగా క్యాంపు ద్వారా డాక్టర్ ప్రశాంత్ రెడ్డి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది డాక్టర్లు 10 మంది సిబ్బంది 1500 కోడెలకు ఆరోగ్య తనిఖీలు చేసి అనారోగ్య సమస్యలున్న కోడెలకు వ్యాక్సిన్లు మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ప్రతాప నవీన్ పర్యవేక్షకులు నాగుల మహేష్ ఉన్నారు.

## కమిషనర్ హామీతో నేతన్న దీక్ష తాత్కాలిక వాయిదా

**- కమిషనర్ ఇచ్చిన హామీ ప్రకారం రెండు, మూడు రోజులలోపు సబ్సిడీ అందించకుంటే పోరాటం కొనసాగిస్తాం:**
**- జూలై 7 నుండి జరిగే నేతన్న పోరు యాత్రను విజయ వంతం చేయండి:**
**- సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి పిలుపు:**





రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్27, (నిజం చెపుతాం)బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను కాలయాపన చేయకుండా వెంటనే అందించాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ ఆఫీస్ ముందు నేతన్న దీక్ష కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా గురువారము దీక్ష కార్యక్రమానికి ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నూతనంగా రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన శైలజా రామయ్యర్ మేడం సిఐటియు పవర్లు వర్కర్స్ యూనియన్ ప్రతినిధులకు ఫోన్ చేసి 2022 సంవత్సరం బతుకమ్మ చీరలకు సంబంధించి 10 శాతం యారన్ సబ్సిడీ కార్మికులందరికీ అందిస్తున్నామని డబ్బులు కూడా రిలీజ్ చేయడం జరిగిందని రెండు, మూడు రోజుల్లోపు కార్మికుల అకౌంట్లలో డబ్బులు జమ కావడం జరుగుతుందని నా యొక్క హామీ మేరకు దీక్షను విరమించు కోవాలని కోరడంతో చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వచ్చిన కార్మికులతో కమిషనర్ ఇచ్చిన హామీ కార్మికులందరికీ తెలియజేసి కార్మికులందరి అభిప్రాయంతో దీక్షను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా సబ్సిడీ డబ్బులు రెండు, మూడు రోజుల వరకు అందించాలని లేకుంటే పోరాటాన్ని కొనసాగిస్తామని యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులందరితో కలిసి చేనేత జౌళి శాఖ ఆఫీస్ డివో అజార్ కి వినతి పత్రం అందించి ఏడి కి కూడా ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ కమిషనర్ మేడం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండు, మూడు రోజుల్లోపు కార్మికులందరికీ డబ్బులు అకౌంట్లలో జమ చేయాలని అదే విధంగా తగ్గించిన సబ్సిడీని కూడా తర్వాత మళ్లీ లెక్కచేసి అందించాలని 2023 సంవత్సరం యారన్ సబ్సిడీ డబ్బులను కూడా కాలయాపన చేయకుండా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మళ్లీ పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. అదేవిధంగా వస్త్ర పరిశ్రమ సంక్షోభం ఉపాధి, ఇతర సమస్యలను పరిష్కరించు కోవడంలో భాగంగా తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 7 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నేతన్న పోరు యాత్ర చేపట్టడం జరుగుతుందని, జూలై 7న సిరిసిల్లలో నేతన్న పోరు యాత్ర ప్రారంభించుకోవడం జరుగుతుందని, పోరు యాత్రలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని నేతన్నలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్ గుండు రమేష్, సిరిమల్ల సత్యం, కంది మల్లేశం, సబ్బని చంద్రకాంత్ బెజుగం సురేష్, మూషం శంకర్, ఎనగంటి సత్యం, సందు పట్ల పోచమల్లు, రాజమౌళి, గణేష్, విజయ్, రవి, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ లో కూరుకు పోయిన కాలువ

**- కూరుకు పోయిన కాలువను పూడిక తీయలని కోరిన పట్టించుకొని రైల్వే అధికారులు:**
**- గ్రామస్తులు, రైతులు, నాయకులందరూ కలిసి కాలువ పూడిక తీసి పునరుద్ధరించినా వైనం:**



తంగళ్లపల్లి, జూన్ 27, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామ శివారులో వున్న ఎల్లమ్మ చెరువు కాలువను గ్రామస్తులు, స్థానిక నాయకులు, రైతులు పునరుద్ధరించారు. ఈ మేరకు ఎల్లమ్మ చెరువుకు వచ్చే కాలువ రైల్వే లైన్ లో కూరుకుపోయిందని, దీని ద్వారా చెరువుకు వచ్చే నీళ్లు రాక చెరువు చుట్టు ప్రక్కల ఉండే పంట పొలాలు ఎండి పోయే ప్రమాదం ఉందని రైల్వే వారికి గత రెండు నెలలుగా గ్రామస్తులు, రైతులు, నాయకులు విన్నవించిన వారు పట్టించుకో లేదు. దీంతో గురువారం గ్రామస్తులు, రైతులు, నాయకులందరూ కలిసి కాలువ పూడిక తీసి పునరుద్ధరించారు. యధావిధిగా చెరువుకు కాలువ ద్వారా నీరు వచ్చే విధంగా వారు కృషి చేశారు. దీంతో వర్షాకాలంలో పడే వర్షాల వల్ల వచ్చే నీరూ చెరువులోకి వచ్చి పంటలు సమృద్ధిగా పండుతాయని వారు తెలిపారు. దీని ద్వారా చెరువులో ఎప్పుడు నీరు ఉండి రైతులకు, గ్రామస్తులకు నీటి ఎద్దడి ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, నక్క రవి, మందాటి అనిల్, మెదడుల కుమార్, బిజెపి మండలాధ్యక్షులు శ్రీధర్ రావు, వేల్పుల రవి, ఆత్మకూరు ముత్యం, ఆత్మకూరు శ్రీనివాస్, రైతులు జూపల్లి శ్రీనివాస్, కావటి మల్లేశం, కావటి బాలమల్లు, పన్యాల లక్ష్మారెడ్డి, కొండవేని బాల నర్సు, కావటి ఎల్లయ్య, కావటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మైసమ్మతల్లికి పూజ



వెల్గటూర్ జూన్ 27(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామం లోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ట్రాక్టర్ యూనియన్ వారు రోడ్డు మైసమ్మ కు మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నైనాల అజయ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొక్కులు చెల్లించడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆ మైసమ్మ తల్లి చూసుకుంటూదని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో పూదారి శ్రీనివాస్, సప్ప రాజు, బక్కశెట్టి పోషన్న, సచిన్, నగేష్,బోగే రాజన్న, ప్రేమ్ సాగర్,రాయమల్లు, పూదారి సురేష్, రెడ్డి, మహేష్,పాంద్రాజు, సమ్మెట వెంకటేష్, నగేష్, నరేష్, బండారి సాగర్, పిట్టల వీరేషం, రాజు, రాజేశం, మాచర్ల రాజేందర్, కొత్తపల్లి రాజు తదితరులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు

## రైతులకు విత్తనాలు ఎరువుల లోటు లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 27 జూన్ ( నిజం న్యూస్ ): జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైంనందున రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ ఏ.డి లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న పట్లోల్ల చంద్రశేఖర్ రెడ్డి డిసీసీ ప్రధాన కార్యదర్శి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) నారాయణాఖేడ్:నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామ ఆప్తుడు సంజీవ రెడ్డి గారి భార్య అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ..లిలి ఈ రోజు వాసర్ గ్రామం చెందిన కాంగ్రెస్ నేత వెంకట్ రెడ్డి భార్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యం కల్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి .వారితో . సంజీవ రెడ్డి వెంకట్ రెడ్డి. ప్రకాష్ పటేల్. ఎసప్ప పిఎసిఏస్ డైరెక్టర్ . బాబు పటేల్. అంజిరెడ్డి పిఎసిఏస్ వైస్ చేర్మెన్. దివాకర్ రెడ్డి. విఠల్ రెడ్డి. సంగ్రామ్ . పాటు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకులు అన్న బాలకృష్ణ జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27,( నిజం న్యూస్) ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్న బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మహిళ నాయకులు కార్యకర్తలు తనకి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని , ఇంకా ముందు ముందు ఉన్నత పదవుల లో రావాలని వారు కోరారని అన్నారు, ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో సైతం పార్టీకి పూర్తిస్థాయి లో పనులు చేసి ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డారని, పార్టీ క్యాడర్ను కాపాడడం తన బాధ్యత అని అహర్నిశలు డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు,

## పిర్జాదిగూడ కమాన్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసిన కుత్తడి నరసింహ, పబ్బతి శేఖర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27,( నిజం న్యూస్) మేడ్చల్ నియోజకవర్గం లోని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కుత్తాడి నరసింహ ఆధ్వర్యంలో, పిర్జాదిగూడ కమాన్ వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు పబ్బతి శేఖర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, యాశారం వెంకటేష్ గౌడ్, శివ కేపి పాల్గొనడం జరిగింది.

## సీఈఐఆర్ ద్వారా 27 మొబైల్ ఫోన్లు అందజేత




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27 (నిజం చెపుతాం) మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 27 మంది బాధితుల మొబైల్ ఫోన్లను ఐటి కోర్ సిబ్బంది ట్రేస్ చేసి కనిపెట్టి బాధితులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 27 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 05 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్లు అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్విని యోగం చేసుకునే అవకాశం ఉందన్నారు.మొత్తం 27 ఫోన్ లను నూతన టెక్నాలజీ ద్వారా ఐటి కోర్ నుండి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందనీ అందుకు ఐటి కోర్ ఎస్సై సునీత కానిస్టేబుల్ శ్రీనివాసులు ను ఎస్పీ అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు ఎస్ఐలు, ఐటీ కోర్ శ్రీనివాసులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాపు మల్ శెట్టి కుటుంబాన్ని పరామర్శంచిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం హంగిర్గ గ్రామానికి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మాల్శెట్టి తండ్రి బాపు మారుతప్ప ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి ఇంటికి వెల్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన లినారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మాల్గొండ, నాయకులు బసవరాజ్, రామచందర్, తుకారం, తుకారం తదితరులు ఉన్నారు.

## సిద్దేశ్వర ఆలయ కళ్యాణ మండపం కోసం శాసన సభ్యులు డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి కి ఆలయ కమిటీ వినతి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) కంగ్టి లోని ప్రసిద్ద శ్రీ సిద్దేశ్వర ఆలయం యొక్క కళ్యాణమండపం కొరకు ఆలయ కమిటీ సభ్యులు శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి గురువారం వినతి పత్రం అందచేశారు దానికి తక్షణమే స్పందించి న శాసన సభ్యులు ఈఓ కు కాల్ చేసి మందిరం విశిష్టత కలిగిందని ఇక్కడి ప్రజలు ఎక్కువగా అరదిస్తారని , అక్కడ ఫంక్షన్ హాల్ కడితే చాలా మంది పేదలకు ఉపయోగపడుతుందని అన్నారు , దీనికి ఈఓ స్పందించి అతి త్వరలో చేయడానికి ప్రయత్నిస్తాని ఎమ్మెల్యే కు తెలియచేయడం జరిగింది ..కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఏ కాకుండా రోడ్డు ను కూడా అతిత్వరలో సంక్షన్ చేయిస్తానని , గుడికి తగిన గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేద్దాం అని అన్నారు వినతి చేసిన వెంటనే స్పందించినందుకు ఆలయ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేసారు

# అంగన్వాడీ కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీజ.**



ఏటూరునాగారం(ములుగు)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా సంక్షేమాదికారి కార్యాలయంలో సిడిపిఒ లకు మరియు సుపర్వైసర్లకు అంగన్వాడీ ఆధునీకరణ మరియు త్రాగు నీరు , టాయిలెట్స్ నిర్మాణం కి సంబంధించి ఎక్కడెక్కడ అవసరం ఉన్నది వాటిని గుర్తించి రిపోర్ట్ తయారు చేసి ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం ఇండకై నిధులను సమకూర్చినదని అత్యవసరంగా రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 10 అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు, 100 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యం ,200 టాయిలెట్స్ నిర్మాణం కి మంజూరయ్యాయి. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాం డ్రెస్సెస్ కుట్టించుటకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించి కుట్టిస్తున్నమన్నారు.మొత్తం 3సం.నుండి 5 సం.3196 పిల్లలు కాగా వారిలో బాలురు 1642 మందికి మరియు బాలికలకు 1554 యూనిఫాం కుట్టించి అందిస్తున్నామని చెప్పారు.ఈ రివ్యూ మీటింగ్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనిన, సీడీపీవో స్వాతి, శిరీష, మల్లీశ్వరి,హేమలత, ముతమ్మ మరియు 4 ప్రాజెక్టుల సూపర్వైజర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్ లో డయాగ్నస్టిక్స్ సెంటర్లల తనిఖీ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ఆదేశాల మేరకు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్) గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు పట్టణంలో తొర్రూరు డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ మురళీధర్ నేతృత్వంలోనీ తొర్రూర్ పట్టణంలోని డయాగ్నస్టిక్స్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలను వినోద హాస్పిటల్, సుప్రీత హాస్పిటల్స్ ను, విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అనుమతి లేని మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను అనుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలనుఅమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 27 నిజం న్యూస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ లో అతిథి అధ్యాపకుల నియమాకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. కవిత గురువారం ప్రకటలో తెలిపారు. ఖాళీల వివరాలు తెలుగు-1, ఇంగ్లీష్ -1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం -2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ -1 పై సబ్జెక్టులో సంబంధిత పీజీలో 55 శాతం ఓసి, బిసిలకు, 50 శాతం ఎస్సీ, ఎస్టి లకు మార్కులు కలిగి ఉండాలి. నీట్/సెట్/స్లేట్, పిహెచ్ డి మరియు బోధన అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తును జులై 2 మంగళవారం సాయంత్రం 4: 30 గంటల వరకు కళాశాలలో సమర్పించాలని కోరారు. జులై 8వతేదీన 10.30 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

# విద్యార్థులకు షూస్ అందజేత

**- జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**



మంగపేట,జూన్,27(నిజం న్యూస్)మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కోమటిపల్లి లో విద్యార్థులకు 25జతలు షూస్ బహుకరించారు ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవసలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేట్ కు దీటుగా చదవాలని అందుకు మా జ్వాలా ట్రస్ట్ సహకారం ఎప్పటికి ఉంటుంది అని చెప్పారు. అలాగే కమలాపురం హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు వాటర్ బెల్ కార్యక్రమం గురించి వివరించారు నీటి యొక్క విలువను మరియు నీరు త్రాగడం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరిస్తూ జ్వాలా ట్రస్ట్ యొక్క సేవలను కోనియాడారు.. ఈ కార్యక్రమం లో కోమటిపల్లి హెచ్ఎం సారయ్య ట్రస్ట్ ఛైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ తాడ్వాయి మండలకమిటి మిడియా ఇంచార్జ్ బింకారి కార్తిక్ ఉపాధ్యాయులు మహేందర్ అశోక్ జ్యోత్స్న జ్వాలా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు కారుపోతుల మనివర్మ,ఎండి ఇంతియాజ్,లొడారి ప్రవీణ్ మరియు మిగతా సభ్యులు పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్‌హెచ్ఎం

**- జాతీయ కార్యక్రమాలను పరిశీలించిన సెంట్రల్ టీం.**





ఏటూరునాగారం(ములుగు)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:డాక్టర్ అనురాధ మెడోజు సీనియర్ రీజినల్ డైరెక్టర్ మరియు డాక్టర్ పర్వీన్ సుల్తానా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జాతీయ ఆరోగ్యకార్యక్రమాలపై రెండురోజులుపరిశీలించేందుకు విచ్చేశారు. వీరికి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్ ,డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ పరిశీలనబృందానిఆహ్వానించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటుగా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు మరియు సాంబయ్య డిపిఎంవో వారితో మొదటగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. జిల్లాలో కీటక జనిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగు మొదలగు వ్యాధి నియంత్రణ పై అమలవుతున్న తీరును గూర్చి సవివరంగా పరిశీలన బృందం తెలుసుకోవడం జరిగింది.అనంతరము జిల్లా ఆసుపత్రి ని సందర్శించడం జరిగింది.జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ జగదీశ్వర్ సూపర్డెంట్ ఆసుపత్రిలో అమలు అవుతున్న కార్యక్రమాలు అన్నింటిని వివరించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆసుపత్రి లో నిర్వహించు కాన్పులకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రము అందులో లభించు సౌకర్యాలు ,ఐసీయూ వార్డ్, బ్లడ్ బ్యాంకు, సైకియాట్రిస్టు అందించు సేవలపై, వివరించడం జరిగింది.పాలియేటు కేర్ ద్వారా అందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలను డాక్టర్ వినయ్ వివరాలు పరిశీలన బృందానికి తెలియజేయడం జరిగింది. ఈ సమయంలో ఆస్పత్రిలోని రోగులను కూడా పరిశీలన బృందము వారు పొందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరము గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలన బృందం సందర్శించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత శిశు సంరక్షణకు సంబంధించిన సేవలు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు గూర్చి సమీక్ష నిర్వహించడం జరిగింది. రికార్డ్స్ ,రిపోర్టులను కూడా తనిఖీ నిర్వహించడం జరిగింది. అసంక్రమిత వ్యాధులకు సంబంధించి, అందిస్తున్న సేవలు గురించి, వైద్యాధికారిని మరియు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. వైద్యాధికారి వైద్య సిబ్బంది చే సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పట్ల అమలవుతున్న తీరును సమీక్షిస్తూ, వాటికి సంబంధించి పలు సూచనలు సలహాలు, వైద్య సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరిశీలన బృందం వెంట ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్,డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, ఆయుష్ వైద్యాధికారి సునీత, మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్ భాస్కర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన మంత్రులు



వరంగల్ ప్రతినిధి మే 27 (నిజాం న్యూస్ )ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై వరంగల్ హనుమకొండ జిల్లాలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన మంత్రులు కొండ సురేఖ మరియు దినసరి అనసూర్య (సీతక్క ) మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా వరంగల్ డెవలప్మెంట్ కోసమై వరంగల్ ఉమ్మడి జిల్లాకు వస్తున్నారని అన్నారు. మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎం కు నివేదించనున్న పాలు అంశాలపై సమావేశం చర్చించడం జరిగింది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు భూగర్భ డ్రైనేజీ రింగురోడ్డు కాళోజి కళాక్షేత్రం మామూర్ ఎయిర్పోర్ట్ కాకతీయ మెగా టెక్స్ టైల్ ల్ పార్కు హనుమకొండ ఐడిస ఓసి కార్యాలయంలో చేపట్టనున్న వన మహోత్సవం మహిళా శక్తి కార్యక్రమం పై పలు అంశాలపై మంత్రులు కొండ సురేఖ దినసరి అనసూయ (సీతక్క ) అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మరియు సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్లు పి.ప్రావిణ్య సత్య శారద దేవి మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే అదనపు కలెక్టర్లు పాలు శాఖల జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ప్రారంభించాలి

**- బయ్యారం ఉక్కు పరిశ్రమ ఆందోళనలో భాగంగా నేడు మానుకోట జిల్లా కోర్టుకు హాజరు.**

**- అక్రమ కేసులు ఎత్తివేయాలి. సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్)విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను సాధనకై నాటి ఉద్యమంలో భాగంగా గురువారం సిపిఐ, కాంగ్రెస్ నేతలు బి అజయ్ సారధి రెడ్డి శంతన్ రామరాజు, మిరియాల మల్లికార్జున్ కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ. విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని అన్నారు. 2014లో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి సహకరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటి బిఆర్ఎస్ ఇద్దరు తోడుదొంగలై పదేళ్లపాటు ఉక్కు పరిశ్రమ ప్రారంభించలేదు అన్నారు. ఇప్పటికైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించి ఈ ప్రాంతం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమకై మాట్లాడాలన్నారు. రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు రెండు కేంద్ర మంత్రి పదవులు కలిగి ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేయకుంటే మేము చేస్తామన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మరిచి ప్రజల చేతుల్లో ఘోరంగాఓటమిపాలైందన్నారు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధనకై కృషి చేయాలని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమకై చేసిన ఉద్యమంలో భాగంగా నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు.

# అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు ములుగు జిల్లా వాసి ఎంపిక



ఏటూరునాగారం జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోబీ27.06.2024 ఈరోజు కలెక్టర్ ఆఫీస్ లో ములుగు జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఇండియన్ టీం కి ఎంపికైన బొమ్మరాజు శివాజీ కలెక్టర్ సన్మానం చేయడం జరిగినది అలాగనే జిల్లా క్రీడల అధికారి తులా రవి గారు కూడా శివాజీని అభినందించడం జరిగినది.కోచ్ పర్వతాల కుమారస్వామి కలెక్టర్ తో ములుగు జిల్లా నియమించినంక మొదటిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ప్రజల ఎంపిక అవడం జరిగిందని ఈ క్రీడాకారుడు జోర్డాన్ దేశంలో అమ్మాన్ లో జరగబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.

# మహబూబాబాద్ , గూడూరు మండల విద్యా సంస్థల సందర్శించిన ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, (నిజం న్యూస్) మహబూబాబాద్ గూడూర్ మండల విద్యాసంస్థల ను సందర్శించిన ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా తో పాటుడిడి యెర్రయ్య , ఆర్ సి ఓ, రాజ్యలక్ష్మి , ఏ టి డి ఓ సత్యవతి తో కలిసి సంయుక్త వారు తనిఖీలో పాల్గొన్నారు.ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బాలికలు మహబూబాబాద్, ఏహెచ్ ఎస్ముత్యాలమ్మగూడెం గూడూరుమండలందామరవంచ గిరిజన సంక్షేమంఅప్‌గ్రేడ్చేసి జూనియరకళాశాలలలో తనిఖీ నిర్వహణలో భాగంగా గురువారం ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా తనిఖీ చేశారు. విద్యార్థులతో సంభాషించారు. అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు. అలాగే కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ ప్రాంతాలైన- తాగునీటి నిర్వహణ సమస్యల కోసం ఆర్వో ప్లాంట్లు పరిశీలించారు.డైనింగ్ కాంప్లెక్స్,టాయిలెట్ సంబంధిత మరమ్మతులు ఏవైనా ఉన్నట్లు అయితే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పైకప్పు తాగునీటి సరఫరా లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న తరగతి గది డార్మిటరీ లలో లైట్లు , ఫ్యాన్లు పరిశీలించారు. సంస్థల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులే కాకుండా, ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే, దానిని అవసరానికి అనుగుణంగా పూర్తి చేయాలాన్నారు.

# జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజింగ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం, లక్నవరం, తాడ్వాయి లోని బ్లాక్ బెర్రీ ఇలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టాటింగ్ పాయింట్ ఐన లవ్వాల, ట్రిక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివ కుమార్, డిప్యూటీ ఎస్ ఓ లక్ష్మినారాయణ, టూరిజం ఏ ఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితి మించుతే చర్యలు తప్పవు

**- మంగపేట ఎస్సై**




మంగపేట,జూన్, 27 (నిజం న్యూస్)ములుగు జిల్లా మంగపేట పరిధిలోని ఇసుక క్వారీ లలో ఎటువంటి ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు కేవలం కొంతమంది లారీ డ్రైవర్లు అత్యాశతోటి ఓవర్లోడు తో వెళ్తూ రోడ్ నుండి డ్యామేజ్ చేస్తున్న లారీలపై ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు ఒక్క మంగపేట పిఎస్ పరిధిలోనే ఇప్పటి వరకు 15 కేసులలో 25 లారీలను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్ కి అప్పగించడం జరిగింది కావున ఇసుక వ్యాపారం చేసేవారు అందరు కూడా సరైన పద్ధతిలో వ్యాపారం చేయాలని పరిమితి కి మించి ఇసుకను రవాణ చేయకూడదని పోలీస్ శాఖ హెచ్చరిస్తుంది. లారీలు ఓవర్ లోడ్తో వెళ్ళటం వలన రోడ్డు డ్యామేజీతో ప్రజల యొక్క రవాణాకు ఇబ్బంది కలుగుతుందని కావున పోలీస్ తరఫున ఇసుక వ్యాపారం చేసే వాళ్లకు సూచన లారీలు ఎటువంటి పరిస్థితుల్లో ఓవర్ లోడుతో వెళ్లొద్దని మరియు ఎటువంటి అక్రమాలు జరుగుతున్న పోలీస్ శాఖకు తక్షణమే సమాచారం అందించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్న

# సిసి, డ్రైనేజి, కల్వర్టు పనుల ప్రారంభం

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని 11వ వార్డు పరిధి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో నిర్మిస్తున్న సీసీ, డ్రైనేజీ కల్వర్టు పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని రైల్వే గేట్ రోడ్డు, ఈద్గా బజార్, భవాని నగర్లలో తిరుగుతూ మెయిన్ రోడ్డు నుండి వెళ్లే ప్రధాన డ్రైనేజీని పరిశీలించి నీరు సులువుగా వెళ్లేందుకు చెత్తను తొలగించి పూడిక తీయాలని డ్రైనేజీ పై వ్యర్థాలను తొలగించాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. కార్యక్రమంలో కమీషనర్ నోముల రవీందర్ ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,స్థానిక వార్డు కౌన్సిలర్ గుగులోత్ బాలు నాయక్ , ఏఈ సురేష్ , టి పి ఎస్ ప్రవీణ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రిని కలసిన రావుల మల్లికార్జున్



జనగాం జిల్లా జూన్ 27 (నిజం చెప్తాం): తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లుట్ల గ్రామము లింగాల ఘనపూర్ మండలమునకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల మల్లికార్జున్.

## ఎస్టి మినీ గురుకులలో సికిల్ సెల్ అనిమియా వ్యాధి అవగాహన సదస్సులో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలంలోని మూడు గుంటల వద్ద గల ఎస్టి మినీ గురుకులలో నిర్వహించిన సికిల్ సెల్ అనిమియా వ్యాధి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పిల్లలందరూ తమ ఆరోగ్యన్నీ జాగ్రత్తగా చూసుకోవాలని శుభ్రత ని పాటించాలని ఆరోగ్యం బాగుంటే జీవితం బాగుంటుందని అన్నారు ..హాస్టల్ సిబ్బందిని కూడా పిల్లలకు మెనూ ప్రకారం మంచి ఆహారం పెట్టాలని వాళ్లని కూడా తమ పిల్లల వలే చూసుకోవలని అన్నారుఅనంతరం పిల్లలకు యూనిఫార్మ్ లు , షూస్ మరియు పుస్తకాలు అందించడం జరిగింది .కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జిల్లా సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి , ప్రిన్సిపల్ బాలమని ,తుర్క పల్లి పిహెచ్ సి ఇంచార్జ్ హరిని , సీనియర్ నాయకులు రమేష్ చౌహన్ , మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి , శంకర్ ముదిరాజ్ , మనూర్ ఎంపీటీసీ సిద్ధ రెడ్డి , పరుశురాం , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- శ్రీమతి రక్షిత కె మూర్తి జిల్లా ఎస్పీ**



వనపర్తి బ్యూరో 27 జూన్ (నిజం న్యూస్): సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్ అన్నారు. సైబర్ మోసగాళ్ల బారి నుండి డబ్బులు పోగొట్టుకోకుండా ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ ను గురువారం ఎస్పీ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆన్ లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్ లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయమాటలు చెప్తూ, బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్ లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్ లకు స్పందించరాదని ఎస్పీ వివరించారు.ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే, తక్షణమే 1930 లేదా డయల్ 100 నంబర్లకు ఫోన్ చేసి డబ్బులు పోగొట్టుకున్న విషయం ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. తమ అకౌంట్ లో డబ్బులు పోయిన 24 గంటల లోపుగా పై తెలిపిన నంబర్లకు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్ వాడే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి శ్రీ %జీ%. వెంకటేశ్వరరావు గారు సైబర్ క్రైమ్ డిఎస్పి %చీ దీ% రత్నం గారు ఇన్స్పెక్టర్ శ్రీను ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బొకేలు వద్దు.. బుక్స్ తీసుకురండి

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం జూన్ 27 (నిజం చెపుతాం) పట్టణం శారద నగర్ లోని ఎన్డీఏ కూటమి కార్యాలయంలో కార్యకర్తలు అభిమానులు కలిసేందుకు వస్తున్న వారికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక సూచన చేశారు. 'నిత్యం చాలా మంది కలిసేందుకు వస్తున్నారు. ఇది చాలా సంతోషంగా ఉంది. అయితే నా దగ్గరకు వచ్చే వారు పూల బొకేలకు బదులుగా నోటు బుక్స్, శాలువాలకు బదులుగా టవల్స్ వంటివి తీసుకొస్తే అవి పేదలు, విద్యార్థులకు ఉపయోగపడతాయి. మనం చేసే పని పది మందికి మేలు చేయాలనేది నా ఉద్దేశం. దీనికి అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నా' అని ట్వీట్ చేశారు.

## మహిళలపై హింసకు కారణమవుతున్న బెల్టు షాపులను ఎత్తివేయాలి





**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వనపర్తి జిల్లా కమిట**

వనపర్తి బ్యూరో 27 జూన్ (నిజం న్యూస్): మహిళలు, చిన్న పిల్లల పైన అత్యాచారాలు, హత్యలు, హింసలకు కారణమవుతున్న బెల్ట్ షాపులను, డ్రగ్స్ పైన ఉక్కు పాదం మోపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్యులు చెబుతున్నారని దీనిని మేముస్వాగతిస్తూ ఆలోచన కంటే ఆచరణలో చూపించాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి అన్నారు.వనపర్తి జిల్లాల్లో ఉన్న బెల్టు షాపులపై సర్వే చేసి అధికారులకు తెలియజేస్తా న్నామని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పొదుపు గ్రూపులకు పావలా వడ్డీ రుణాలకు సంబంధించి ప్రభుత్వం నుండి విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అభయ హస్తం పథకానికి విధి విధానాలు రూపొందించి గతంలో కట్టిన వారి వివరాలు. ప్రభుత్వం వద్ద ఉన్నవాటి ఆధారంగా కొనసాగించాలని. కొత్త వారికి కూడా ఈ పథకంలో అవకాశం ఇవ్వాలి. ట్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు మేనేజర్లు పొదుపు గ్రూపు సభ్యులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్గా వచ్చే జబ్బులకు ప్రభుత్వం ఆసుపత్రులలో మందులు, టెస్టులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల్లో బాలికలకు భద్రత కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ లక్ష్మీ గారు మాట్లాడుతు. జిల్లా కమిటీగా రాబోయే కాలంలో ఈ సమస్యలపై పూర్తిస్థాయిలో సర్వే చేసి అధికారులకు వినతి పత్రాలు కమిటీ సభ్యులందరూ గ్రామాలలో జరిగే సర్వే కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు. సాయి లీల, రేణుక, మంజుల, భాగ్య, చిట్టెమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం

**- సెల్ టవర్ల రేడియేషన్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది,**
**- గర్భిణీలకు చిన్న పిల్లలకు ప్రమాదకరంగా మారిన షెల్ టవర్,**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27,( నిజం న్యూస్)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలచిత్తారి నగర్ లో అక్రమంగా సెల్ టవర్ నిర్మాణం, దీనిని బోడుప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడతం లోకేష్ ఆధ్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగినది తక్షణమే దీన్ని కమిషనర్ కి కాలనీవాసులు తెలియజేయాలని, పనుల ఆపాలని డిమాండ్ చేశారు,సెల్ఫోన్ టవర్ల వల్ల రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందని పలువురు వాదిస్తున్నారు. ఇలాంటివి పాఠశాలల దగ్గర నిర్మించడము ప్రాణాలతో చెలగాటమని కాల్ మీ వాసులు వాపోయారు తక్షణమే ఈ సెల్ టవర్ ను అడ్డుకోవాలని కమిషనర్ ని కోరుకుంటున్నారు,ఫోన్ల వేగం పెరుగుతున్న కొద్దీ యువత, పిల్లలు వాటికి మరింత అతుక్కు పోతున్నారు. సెల్ఫోన్లు, టవర్ల నుంచి వెలువడే రేడియేషన్ ప్రాణాలకు ప్రమాదమని ఈ మధ్య కాలంలో అనేక మంది నోటి నుండి వినిపిస్తున్న మాటలు. సెల్ఫోన్లు జనం చేతుల్లోకి వచ్చినప్పటి నుంచే కొన్ని భయాలు రాజ్యమేలుతున్న మాట నిజం. ఈ నేపథ్యంలో సెల్ టవర్లతో ప్రమాదం ఉంటుందని అంతా బలంగా నమ్ముతున్నారు. సెల్ఫోన్ టవర్ల నుంచి, మొబైల్స్ నుంచి వెలువడే రేడియేషన్ మనుషులపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ గత దశాబ్ద కాలంగా సాగుతుంది. నేటికి దీనిపై స్పష్టత లేకుండా పోయింది. సెల్ ఫోన్ టవర్ల రేడియేషన్ల వల్ల పిచ్చుకలు కను మరుగయ్యాయని, పలు జాతుల పక్షులు అంతరించిపోతున్నాయని, ఆ రేడియేషన్ మనుషులకు కూడా హాని కలిగిస్తుందని ఇప్పటి వరకూ చాలామంది నిపుణులు హెచ్చరిస్తూ వచ్చారు. సెల్ టవర్ల రేడియేషన్ వల్ల చర్మ సమస్యలు వస్తాయని, క్యాన్సర్ కూడా వస్తుందనే ప్రచారం కూడా ఉంది, గర్భిణి స్త్రీలకు వీటి ద్వారా ప్రమాదకరం,విద్యుదయస్కాంతక్షేత్ర సంకేతాలపై జరిపిన విస్తృత పరిశోధనల్లో మొబైల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ ఎటువంటి హానికరమైన ఆరోగ్య సమస్యలను కలిగించదని తేలింది. సెల్ఫోన్ తరంగాలు మన శరీరంలోని కణాలను వేడెక్కించడమే రేడియేషన్ కణాలు వేడెక్కడం ద్వారా వాటి పనితీరు, జన్యు నిర్మాణం దెబ్బతింటుంది. సెల్ఫోన్ రేడియేషన్ ఆ స్థాయిలో లేదన్నది చాలామంది అభిప్రాయం. ప్రభుత్వం సూచించిన సురక్షిత పరిమితుల మేరకే, ఫోన్ రేడియేషన్ ఉంటున్నదని వారి వాదన. ఈ వివాదం తేలనంత వరకూ, వాటి వినియోగంలో కాస్త జాగ్రత్త వహించడంలో నష్టమేమీ లేదు.స్పీకర్ ఫోన్లో మాట్లాడటం, ఫోన్ నిరంతరం జేబులో కాకుండా పక్కన ఉంచుకోవడం,మొక్కలు, పక్షుల మీద సెల్ఫోన్ టవర్ల రేడియేషన్ ప్రభావం ఉందని కొందరు పరిశోధకుల నమ్మకం. అయస్కాంత శక్తిమీద ఆధారపడే పక్షులను సెల్టవర్లు అయోమయానికి గురి చేస్తాయనీ, వీటి నుంచి వెలువడే ఎలక్ట్రోమాగ్నటిక్ రేడియేషన్ వాటి గుడ్లను నాశనం చేస్తాయనీ వారంటున్నారు. ఈ విషయాల గురించి కూడా కచ్చితమైన సమాచారం లేకపోవడం ఆశ్చర్యకరం. 5జీతో రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందని పలువురు వాదిస్తున్నారు. ఫోన్ల వేగం పెరుగుతున్న కొద్దీ యువత, పిల్లలు వాటికి మరింత అతుక్కు పోతున్నారు. 5జీ వేగంతో వచ్చే ఫోన్లు వారిని ఇంకా కట్టి పడేసే ప్రమాదం లేకపోలేదు. ఇదిలావుంటే పలు దేశాల్లో 5జీ సేవలతోపాటే కరోనా విజృంభించడం యాదృచ్ఛికం. ఈనేపథ్యంలో ఈ రెండింటి మధ్యా ఏదో సంబంధం ఉందనే అపోహ మొదలైంది. ఇలాంటి సెల్ టవర్లను జనావాసాల మధ్య నిర్మించడమే అంత శ్రేయస్సు కాదని పలువురి అభిప్రాయం తక్షణమే ఇలాంటి సెల్ టవర్లను నిలిపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు ఇందులో కాలనీ వాసులు పాల్గొన్నారు, ఇందులో కాలనీ ప్రెసిడెంట్ శంకరయ్య, పడతం లోకేష్, జయ కృష్ణ, హనుమంతు, నారాయణ, నరసింహ,రాజు, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బి ఎన్ పతి, రామకృష్ణ, సాయి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**





ఏటూరునాగారం(ములుగు)జూన్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ తో కలిసి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు , ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో , ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి , చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట్ మండలాల మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ , తదితరులు పాల్గొన్నారు

## రైతు పై పట్టపగలే కత్తితో బెదిరించిన దుండగులు

**- మూడు తులాల బంగారు ఆభరణాలు అపహరణ**
**- సంఘటన స్థలాన్ని వెంటనే స్పందించిన ఎస్సై గిరిధర్ రెడ్డి**



( నిజం చెపుతాం ) జూన్ 27 తిరుమలాయపాలెం,,పట్టపగలే గుర్తుతెలియని దుండగులు కత్తితో బెదిరించి ఓ రైతు మెడలో నుంచి రెండు తులాల బంగారు చైను ఆరు గ్రాముల ఉంగరం బలవంతంగా బెదిరించి లాక్కొని పారిపోయిన సంఘటన గురువారం జరిగింది .పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండ బాల బాబురావు గురువారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో తిరుమలాయపాలెం ఊరు సమీపంలో ఉన్న తన పామాయిల్ తోటకు వెళ్లి మొక్కలకు విద్యుత్ మోటార్ ద్వారా నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మోటార్ సైకిల్ వద్దకు వస్తుండగా చెట్ల పొదల్లో మాటు వేసి ఉన్న ఇద్దరు అగాంతకులు ముఖాలకు మాస్కులు ధరించి చేతులకు గ్లౌజులు పెట్టుకొని కత్తులు కర్రలతో వచ్చి అతని బెదిరించి మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్ లాక్కొని చేతికి ఉన్న సుమారు 6 గ్రాముల ఉంగరం ఎత్తుకెళ్లారు తన చేతిలో ఉన్న సెల్ ఫోన్ గుంజుకొని సుమారు 15 మీటర్ల దూరంలో ముళ్ళ పొదలు విసిరేసి అగాంతకులు పరారయ్యారు దీంతో బాధితుడు కొండబాల బాబురావు వెంటనే తన కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వటంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వటంతో స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రాంతానికి పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు బాధితులు కొండబాల బాబురావు ద్వారా ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అతి త్వరలోనే నిందితులను గుర్తిస్తామని రైతులైన వ్యాపారులైన మహిళలైన బంగారు ఆభరణాలు ధరించి వెళ్లకూడదని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు.

## పీఎస్ఆర్ పాఠశాల యూనిఫార్మ్స్ సీజ్

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.**
**- విద్యార్థి సంఘాల హెచ్చరిక.**




తొర్రూర్ జూన్27(నిజం న్యూస్)తొర్రూరు మండలం పాలకేంద్రం శివారులో ఉన్నటువంటి పీఎస్ఆర్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యూనిఫార్మ్స్ అమ్ముతున్నారన్న సమాచారం తెలియడంతో అధికారులను సంప్రదించగా మండల విద్యా కార్యాలయంలో పనిచేసే సిఆర్పి మల్లేశం పాఠశాలకు చేరుకుని అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న స్కూల్ యూనిఫాం ను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ నజీర్, సి వై ఎస్ ఎస్ నాయకులు సురేష్ బాబు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు అరుణ్ కుమార్ ను మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల యూనిఫాంలో దందాను అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీజ్ చేసిన బట్టలను అధికారులు స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పి ఎస్ ఆర్ పాఠశాల గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పరీక్ష పత్రాలు లీక్ అయిన నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నీట్ పరీక్ష పెట్టాలని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు



తొర్రూర్ జూన్ 27(నిజం న్యూస్) పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి ఆదేశాలతో నేడు పరీక్ష పత్రాల రద్దు అయిన నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ నీట్ పరీక్ష పెట్టాలని డిమాండ్ చేస్తూ నేడు డిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కోడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుల యాకేష పెద్ద వంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ మరియు బనుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.